RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily

ప్రశ్నించడం అందరి హక్కు...



**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759





సంపుటి : 4 | సంచిక :153 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 20 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool





## అభివృద్ధి, సంక్షేమమే

# ఎన్డీఏ అజెండా

- స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి
- సీఎం చంద్రబాబు పిలుపు
- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ
- అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయింపు
- విద్యావంతులకు, విధ్వంసకారులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలపై వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి
- మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చాం



**అమరావతి**

సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు. వివరాలు 2లో..



## మైదుకూరు పురపాలక ఎన్నిక వాయిదా మళ్లీ నోటిఫికేషన్ ఇస్తాం

- కలెక్టర్ పంపిన నివేదికతో కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ ఎన్నికను రద్దు చేస్తున్నట్లు ఎస్ఈసీ తెలిపారు. మళ్లీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహించేది త్వరలో తదుపరి నోటిఫికేషన్ ఇస్తాం
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం

**అమరావతి**

వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరులో మున్సిపల్ ఎన్నికలు వాయిదా వేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్ చంద్ర పునేఠా ప్రకటించారు. నామినేషన్ పత్రాలను చించివేసినందున వాటి పరిశీలన కష్టమని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అక్కడి జిల్లా కలెక్టరు నుంచి వచ్చిన నివేదిక మేరకు మైదుకూరులో వివరాలు 2లో..

## భారత్ ఫ్రాన్స్ కాదు బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

- మా డిమాండ్ స్వేచ్ఛాయుత ఎన్నికలే: శశి థరూర్
- పాలన మార్పు కుట్ర ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది
- నిరసనలు, అల్లర్ల మధ్య తేడాను గుర్తించాలన్న కాంగ్రెస్ నేతలు

## స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలు

# అవసరం లేదు



- వైఎస్సార్సీపీ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలంటూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది.

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్సీపీకి హైకోర్టులో మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (సీఏపీఎఫ్) మోహరించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ఎన్నికల బందోబస్తుకు కేంద్ర బలగాలను రప్పించాలని కోరుతూ వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన - మిగతా 3లో



## ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

- దేశంలో అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఐఎండీ అంచనా
- ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ వారం వాతావరణం పొడిగా ఉంటుంది
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షం పడుతుందని తెలిపింది.
- పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం



## రోడ్డును దున్నేసినందుకు

# సిగ్గుపడాలి

- పుల్లంపేట మండలంలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేశారని ఆరోపణ
- వైసీపీ నేతలే ట్రాక్టర్‌తో రోడ్డును తవ్వేశారన్న మంత్రి నారా లోకేశ్
- రూ.4.75 కోట్లతో నిర్మించిన రోడ్డు అని వెల్లడి
- ఇది కక్షపూరిత చర్య అని, ప్రజలపై దాడి అని తీవ్ర ఆగ్రహం
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పోలీసులకు విజ్ఞప్తి

**అమరావతి**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో దారుణమైన ఘటన చోటుచేసుకుందని, వైసీపీ నాయకుల కక్షపూరిత చర్యలకు ఇది నిదర్శనమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రజల కోసం రూ.4.75 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును, వేసిన నాలుగు రోజులకే వైసీపీ నేతలు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్య దిగ్భ్రాంతికరమని, సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. పుల్లంపేట మండలంలోని అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల ప్రజల సౌకర్యార్థం వివరాలు 2లో..

## ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం

# క్షమించరాని నేరం

- రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి.. నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి: పవన్ కల్యాణ్
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం



**అమరావతి**

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం అనంతసముద్రం-పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన రోడ్డును వైసీపీ నేత ధ్వంసం చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ధ్వంసమైన రోడ్డుకు అయిన ఖర్చును వారి నుంచే వివరాలు 2లో..



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే

- శాంతి ప్రయత్నాలకు క్షిపణులే రష్యా సమాధానమన్న జెలెన్‌స్కీ
- రష్యా దాడికి తాము ఎదురుదాడి చేయాల్సి వస్తోందని వెల్లడి
- మిత్ర దేశాల నుంచి క్షిపణి హెచ్చరికలు అందలేదన్న ఉక్రెయిన్

## ఫ్లైదుబాయ్ ఘటన: ఫ్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్



- ఫ్లైదుబాయ్ విమాన ఘటనపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్
- విమానాన్ని ప్లంబర్ కాపాడాడన్న ప్రచారాన్ని కెప్టెన్ వివరణ
- ఆ సమయంలో విమానాన్ని కాపాడటంపైనే నా దృష్టి ఉంది
- దాడి తర్వాత ఏం జరిగిందో పూర్తిగా గుర్తులేదని వెల్లడి

# అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా

-మొదటిపేజీ తరువాయి

పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక పునరేకీకరణ (సోషల్ రీ-ఇంజనీరింగ్) చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 63.6 శాతం స్థానాలు కేటాయించామని, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ప్రతి మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని చంద్రబాబు పేర్కొన్నారు.

### చెప్పాం.. చేస్తున్నాం..

2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, ఇది అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమమని



కొనియాడారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

విశాఖ, విజయవాడల్లో సంపూర్ణ హక్కులతో ఇళ్ల పట్టాలు, 'రాజముద్ర'తో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డేటా సెంటర్ల నుంచి డిఫెన్స్ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య పోటీ

ఈ స్థానిక ఎన్నికలు విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న పోటీ అని చంద్రబాబు అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా అయితే, హింసను ప్రేరేపించడమే 'గొడ్డలి పార్టీ' విధానమని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడినా ఆ పార్టీకి బుద్ధి రాలేదని, స్థానిక ఎన్నికల్లోనూ విధ్వంసానికే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు తన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకే 'జెన్-జీ' అంటున్నారని, వారిని పావులుగా వాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. "గొడ్డలి పార్టీ చేసిన అకృత్యాల నుంచి జెన్-జీ కాపాడాలా?" అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నాటి అక్రమాలను ప్రశ్నించిన ఎస్ఈసీపైనే ఎదురుదాడి చేసి, ఆయన ప్రాణరక్షణ కోసం కేంద్రాన్ని ఆశ్రయించే దుస్థితి కల్పించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూములను దోపిడీ చేయాలని చూశారని, ప్రజల ఆస్తులపై నాటి సీఎం తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. దేవాలయాలను అపవిత్రం చేసి, కల్తీ ప్రసాదాలు తయారు చేయించారని, ప్రస్తుతం తాము పవిత్ర వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని చెప్పారు.

# క్షేత్రస్థాయి ముచ్చెమటలు

**విజయవాడ :** లోకల్ పోల్స్ విషయంలో వైఎస్సార్‌సీపీ మునుపెన్నడూ లేనంత నీరసంగా కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వంపై తాము పెద్ద ఎత్తున పోరాడుతున్నామని రంగుల కలలు కంటున్న వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి, క్షేత్రస్థాయి రాజకీయ వాస్తవాలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల రేసులో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పీఠాలపై కేవలం ఎమ్మెల్యే స్థాయి లేదా అంతకంటే బలమైన ముఖ్యనేతలనే అభ్యర్థులుగా నిలబెట్టాలని జగన్ ప్రణాళికలు రచించారు. కూటమిని ఢీకొట్టేందుకు సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా ఇంఛార్జీలు అంతా ప్రత్యక్ష బరిలోకి దిగాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అయితే ఆయన పిలుపును ఖాతరు చేస్తూ పోటీకి సిద్ధమని ఒక్కరంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాకపోవడం పార్టీ అగ్రనాయకత్వానికి కోలుకోలేని షాక్ ఇచ్చింది.రాజకీయంగా కీలకమైన ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు కార్పొరేషన్‌లో బరిలో నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ నుంచి ఒక్కటంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అధికారం పోయాక కూటమి ధాటికి తట్టుకుని నిలబడే ధైర్యం లేక, పోరులో ఓటమి ఖాయమని ముందే తేలిపోవడంతో సీనియర్లంతా చేతులెత్తేశారు. నగరాల్లోనూ, మున్సిపాలిటీల్లోనూ ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలవాల్సిన అగ్రనేతలు కాడిపడేయడంతో, వేరే దారి లేక వైఎస్సార్‌సీపీ ఆఖరి నిమిషంలో ద్వితీయ శ్రేణి నాయకులను, అనామక అభ్యర్థులను ఖరారు చేస్తూ జాబితాలు విడుదల చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.ఇక కనీసం సామాజిక సమీకరణాలైనా కాపాడుకున్నామని చెప్పుకోవడానికి, బీసీలకు, బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించామంటూ వైఎస్సార్‌సీపీ నేతలు సరికొత్త కప్పిపుచ్చే రాజకీయం మొదలుపెట్టారు. ప్రధాన నేతలు పోటీ నుంచి తప్పుకోవడంతో ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు బలవంతంగా కొంతమంది ద్వితీయ శ్రేణి నేతలకు బి-ఫారాలు పంపిణీ చేస్తున్నారు. కానీ, నామినేషన్ల ఘట్టం ముగిసే వరకు ఈ అభ్యర్థులు నిజంగానే పోటీలో ఉంటారా లేక ఉపసంహరణ బాట పట్టి బరి నుంచి తప్పుకుంటారా అనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ చివరిదాకా బరిలో నిలిచినా, అది కేవలం నామ్‌కే వాస్తే పోరాటమే తప్ప క్షేత్రస్థాయిలో గట్టిగా ప్రచారం చేసే శక్తి గానీ, వనరులుగానీ ఆ ద్వితీయ శ్రేణి నేతలకు లేవు.అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగి, సొంత పార్టీ కేడర్‌ను గానీ, ద్వితీయ శ్రేణి నాయకులను గానీ కనీసం పట్టించుకోని జగన్ రెడ్డి విధానాలే ఇప్పుడు ఆ పార్టీకి శరాఘాతంగా మారాయి. మేయర్, ఛైర్మన్



సీట్లకే గతిలేక అభ్యర్థుల కోసం వెతుక్కునే దుస్థితి దాపురిస్తే, వార్డు స్థాయిలో డివిజన్లలో కూటమి అభ్యర్థులను ఎదుర్కొనే ధైర్యం ఎవరికి ఉంటుంది? యుద్ధరంగానికి సైన్యాన్ని నడిపించాల్సిన సేనాధిపతులే పారిపోతుంటే, ద్వితీయ శ్రేణి నేతలను బలిపశువులను చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆడుతున్న రాజకీయం ఆ పార్టీకి మరింత ఇబ్బందికరమే.

### ఆర్థిక సాయం చేస్తేనే పోటీ అంటున్న భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న అస్తవ్యస్త వ్యూహాలు ఆ పార్టీని పాతాళానికి తొక్కేస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా జిల్లా రాజకీయ కేంద్రమైన విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ పీఠం కోసం అభ్యర్థుల ఎంపిక ఆయన పలుకుబడి ఎంతటిదో తేల్చేసింది. ప్రధాన నేతలంతా పోటీకి ముఖం చాటేయడంతో చివరికి దిక్కుతోచక మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేరును బలవంతంగా తెరపైకి తెచ్చారు. అయితే నామినేషన్ల పర్వం ముంచుకొస్తున్న తరుణంలో ఆమె చేతులెత్తేయడంతో ఇప్పుడు వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ తగిలినట్లయింది. నిజానికి విజయవాడ మేయర్ స్థానానికి రాయన భాగ్యలక్ష్మిని బరిలో దించే ఆలోచనే పార్టీ అధిష్టానానికి లేదు. ఎందుకంటే ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టి పోరాడే సత్తా, ఓట్లు రాల్చే బలమైన నాయకత్వం ఆమె వద్ద లేదనే అంచనాతో పెద్దలంతా వేరే పేర్లపై కసరత్తు చేశారు. తొలుత యువనేత దేవినేని అవినాష్‌ను లేదా ఆయన సతీమణిని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టాలని తీవ్రంగా ప్రయత్నించారు. ఆ తర్వాత మాజీ మేయర్ కేశినేని శ్వేతను కూడా సంప్రదించి బతిమలాడి చూశారు. అంతిమంగా తానే జగన్ రెడ్డికి స్వయంగా బంధువునంటూ పార్టీలో సర్వస్వం తానేనని చెలామణి అయ్యే దేవినేని గౌతం రెడ్డి? తన కుమార్తెను బరిలో దించాలని పార్టీ నేతలు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. కానీ ఎవరూ ముందుకు రాలేదు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలందరి గడప తొక్కి, కాళ్లబేరానికి వచ్చి మేయర్ రేసులో నిలబడాలని కోరినా ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను పట్టించుకోకపోవడం, ఇప్పుడు ఎన్నికల్లో కూటమి ప్రభంజనాన్ని తట్టుకుని నిలబడే ధైర్యం లేక అందరూ చేతులెత్తేశారు. నేతలందరూ దండం పెట్టి పారిపోవడంతో చేసేది లేక, చివరికి ఎవరికైతే ఇవ్వకూడదు అనుకున్నారో అదే రాయన భాగ్యలక్ష్మిని పార్టీ అగ్రనేతలు బతిమలాడి మరీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఈ నాటకీయ పరిణామాల మధ్య రాయన భాగ్యలక్ష్మి అకస్మాత్తుగా ప్లేట్ మార్చి వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి తన వద్ద చిల్లిగవ్వ లేదని, మీరే అన్నీ సర్ది, డబ్బులు ముందుగా ఇస్తేనే తాను నామినేషన్ వేస్తానని తెగేసి చెప్పినట్లు సమాచారం. తనను అభ్యర్థిగా ఖరారు చేసి చేతులు దులుపుకోవాలని చూస్తే కుదరదని, ప్రచార ఖర్చులన్నీ పార్టీయే భరించాలని ఆమె నేతలను డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులు కరవై దిక్కుతోచని స్థితిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అధినాయకత్వానికి, భాగ్యలక్ష్మి చేసిన ఈ డబ్బుల డిమాండ్ మింగుడుపడక విజయవాడ రాజకీయం రంజుగా మారింది.

# టీడీపీలో అసంతృప్తి సెగలు.. చల్లార్చడానికి అధిష్టానం ప్రయత్నాలు

**రాజంపేట :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్ల సర్దుబాటు పై టీడీపీలో అసంతృప్తి వ్యక్తమవుతుంది. మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సీట్ల సర్దుబాటు వ్యవహారం తెలుగుదేశం పార్టీ లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. కూటమి పార్టీలైన జనసేన, బీజేపీలతో సీట్ల పంపకాలు జరుపుతుండటంతో, క్షేత్రస్థాయిలో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే తమకు పదవులు రావని భావించి ఎమ్మెల్యేలపై వత్తిడి తెస్తున్నారు. తమకు సంబంధం లేదని, సీట్ల సర్దుబాటు అంతా పార్టీ అగ్ర నాయకత్వమే చూసుకుంటుందని ఎమ్మెల్యేలు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా వినడం లేదు. ప్రధానంగా తూర్పు గోదావరి జిల్లాలో కొన్ని చోట్ల పదవులు ఆశించి తమకు రావని భావించిన నేతలు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ఒడిగడుతున్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఇబ్బందికరంగా మారింది. తమకు సంబంధం లేదని చెబుతున్నప్పటికీ స్థానిక నేతలు మాత్రం వినడం లేదు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ కేటగిరీకి వచ్చే కీలకమైన మేయర్ పీఠాలను, అలాగే ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని జెడ్పీ ఛైర్మన్ స్థానాలను జనసేనకు కేటాయించే అవకాశం ఉందనే వార్తలతో స్థానిక టీడీపీ నేతలు రగిలిపోతున్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన పాత నాయకులను కాదని, కొత్తగా చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పలు నియోజకవర్గాల్లో అంతర్గత



విభేదాలు భగ్గుమంటున్నాయి. ఉదాహరణకు రాజంపేట, బద్వేల్, మైలవరం వంటి ప్రాంతాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పదవులు ఎలా ఇస్తారని నేతలు నిలదీస్తున్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు తాము జెండా వదలకుండా కష్టపడి, కేసులకు భయపడకుండా పార్టీ కోసం పనిచేసినా తమను పక్కన పెట్టడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే తాము పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు ఎలా దక్కుతుందని నేతలను, ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, స్థానిక అభివృద్ధి పనుల విషయంలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య సోషల్ మీడియా వేదికగా తీవ్రమైన 'క్రెడిట్ వార్' నడుస్తోంది. తమ ప్రాధాన్యత తగ్గిపోతోందని 'టీడీపీ తమ్ముళ్లు' బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంతర్గత అసంతృప్తి పార్టీకి నష్టం చేకూర్చకుండా ఉండేందుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరియు అధిష్టానం అలర్ట్ అయ్యింది. నియోజకవర్గాల వారీగా వివాదాలున్న నేతలను పిలిపించి మాట్లాడటంతో పాటు, అసంతృప్తితో ఉన్న నేతలను బుజ్జగించేందుకు ప్రత్యేక భేటీలు నిర్వహిస్తున్నారు. నవంబర్ 15 లోగా గ్రామ స్థాయి నుంచి కమిటీల నియామకం పూర్తి చేయాలని, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. పదవులు ఇవ్వకుండా తమను ఎన్నాళ్లు వాడుకుంటారంటూ కొందరు సోషల్ మీడియాలో నిలదీస్తున్నారు. కూటమి పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు పై కొంత రాజీ పడాలని సర్ది చెబుతున్నా నేతలు వినడం లేదట. కొందరయితే తమకు సీటు ఇవ్వకున్నా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తామని కొందరి నేతల ఆడియో లీకులు పార్టీని షేక్ చేస్తున్నాయి. టీడీపీ లో ఇలా కంట్రోల్ తప్పితే వచ్చే ఎన్నికలలో ఎలా అన్న మధనం ఎమ్మెల్యేల్లోనూ బయలుదేరింది. తమకు పనిచేసిన వారికి పదవులు ఇవ్వకపోతే ఇక తాము ఉన్నది ఎందుకని? కొందరు ఎమ్మెల్యేలను నేరుగా ప్రశ్నిస్తుండటంతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పలేక నోరు వెళ్లబెడుతున్నారని సమాచారం.

## స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలు అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

సింగిల్ జడ్జి, కేంద్ర బలగాల అవసరం లేదంటూ పిటిషన్‌ను తోసిపుచ్చారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశారు. తాజాగా ఈ అప్పీల్ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. రాష్ట్రంలోని సున్నితమైన, అతి సున్నితమైన ప్రాంతాలను ఎన్నికల సంఘం ఇప్పటికే గుర్తించిందని కోర్టుకు తెలిపారు. ఆయా సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎస్ఈసీ తగిన రీతిలో అదనపు పోలీసు బలగాలను సైతం మోహరించిందని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పుంగనూరు, రాయచోటి ఘటనలపై వివరణ : పుంగనూరు, రాయచోటిలలో జరిగిన కొన్ని ఘటనలను సాకుగా చూపిస్తూ కేంద్ర సాయుధ బలగాలను మోహరించాలని పిటిషనర్ కోరడం సమంజసం కాదని ఏజీ వాదించారు. ఆయా ప్రాంతాల్లో ఓ రాజకీయ పార్టీ నేతకు సంబంధించిన కాన్వాయ్‌లోని వాహనం బారికేడ్లను బద్దలు కొట్టుకుంటూ అతివేగంగా దూసుకెళ్లిందన్నారు. నేరుగా నామినేషన్ కేంద్రం ప్రాంగణంలోకి వెళ్లి పలువురికి గాయాలు కావడానికి కారణమైందని తెలిపారు. ఈ ఘటన వల్లే అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని న్యాయస్థానానికి వివరించారు.

బెంగాల్‌తో పోలిక సరికాదు

బంగాల్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారని, అదే తరహాలో ఏపీలోనూ కేంద్ర బలగాలను దించాలని పిటిషనర్ కోరడం సరికాదని ఏజీ పేర్కొన్నారు. బెంగాల్‌లో సార్వత్రిక ఎన్నికల అనంతరం విపరీతమైన రాజకీయ హింస చెలరేగిందని, ఆ హింసాకాండలో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి హింసాత్మక పరిస్థితులు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. ఈ వాస్తవాలన్నింటినీ పరిశీలించిన తర్వాతే గతంలో సింగిల్ జడ్జి సరైన ఉత్తర్వులు ఇచ్చారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు డివిజన్ బెంచ్, వైఎస్సార్సీపీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది.

## ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరం

-మొదటిపేజీ తరువాయి

వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితమే రూ.4.75 కోట్ల వ్యయంతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సహాయంతో ట్రాక్టర్‌తో రోడ్డును దున్ని సుమారు 100 మీటర్ల మేర ధ్వంసం చేశారు. గ్రామస్థులు అందించిన సమాచారంతో అధికారులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సోమవారం ఈ విషయంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి, నిందితులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి ఆ మొత్తాన్ని వారి నుంచే రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వ్యక్తులతో పాటు వారి వెనుక ఉన్న శక్తులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. నిందితులను ఈరోజు సాయంత్రంలోగా అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని అధికారులు ఉప డిప్యూటీ సీఎంకు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే వారి వివరాలను ప్రజలందరికీ తెలిసేలా బహిర్గతం చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

## మైదుకూరు పురపాలక ఎన్నిక వాయిదా మళ్లీ నోటిఫికేషన్ ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేస్తున్నామని మళ్లీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహించేది త్వరలో తదుపరి నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. నామినేషన్ల ఘట్టంలో ఉద్రిక్తతలు, అల్లర్లపై తమకు వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి వారి నుంచి వివరాలు అడుగుతున్నామని వచ్చిన నివేదికల మేరకు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎక్కడ ఎవరు అలసత్వం వహించినా తమకు క్షేత్రస్థాయి నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలానే అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్‌లతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి తగిన ఆదేశాలు ఇస్తామని ఎస్ఈసీ తెలిపారు.

### నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

నామినేషన్ల దాఖలు సందర్భంగా కొన్ని జిల్లాల్లో తలెత్తిన హింసాత్మక ఘటనలు పోలింగ్ రోజున పునరావృతం కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకునేలా ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం పకడ్బందీగా బందోబస్తు చేపట్టాలని సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, శాంతిభద్రతల ఏడీజీ మధుసూదన్‌రెడ్డి, ఐజీ రాజకుమారితో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు.

కొన్ని జిల్లాల్లో తలెత్తిన సమస్యల నేపథ్యంలో రాబోయే ఎన్నికల దశల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని సున్నిత, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తును పునఃసమీక్షించి అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేస్తామని డీజీపీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వహించకుండా పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా జిల్లా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని సీఎస్ తెలియజేశారు. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా, ఓటర్లు భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్?ఈసీ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రోడ్డును దున్నేసినందుకు సిగ్గుపడాలి



-మొదటిపేజీ తరువాయి

ఈ రోడ్డును నిర్మించామని లోకేశ్ తెలిపారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించి రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్థులు సంతోషంగా ఉన్నారని, కానీ వారి ఆనందాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అన్నారు. "ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం రాజకీయం అనిపించుకోదు. ఇది కచ్చితంగా ప్రజలపై జరిగిన అహంకారపూరిత దాడి. కక్ష సాధింపు చర్యలతో ప్రజాధనాన్ని ఇలా నాశనం చేయడం అత్యంత హేయమైన చర్య" అని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను, జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆయన కోరారు. ధ్వంసమైన రోడ్డును వీలైనంత త్వరగా పునరుద్ధరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అరాచక చర్యలను ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు అవకాశం కల్పిస్తాం మంత్రి సవిత.

**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 19:** పెనుకొండ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల మండలానికి చెందిన వడ్డెర సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు మంత్రి సవిత ను కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు మంత్రి ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రం లోనూ, నియోజకవర్గం లోనూ వడ్డెర సామాజిక వర్గానికి ఇప్పటికే తగిన ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పదవితో పాటు గోరంట్లలో సింగిల్ విండో అధ్యక్ష పదవిని కూడా వడ్డెర సామాజిక వర్గానికి కల్పించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వడ్డెర సామాజిక వర్గానికి తప్పకుండా అవకాశం కల్పిస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహా రావు, కూటవి నాయకులు, కార్యకర్తలు. వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయ బాధ్యతలు కొణతాల, పంచకర్ల లకు.




**జనసేన ఎమ్మెల్యేలకు అదనపు బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్.**

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 19:** నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ బాధ్యత లను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి అప్పగించారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు కు కూడా ఈ బాధ్యతల్లో భాగస్వామ్యం కల్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ సమన్వయ విధులను వీరిద్దరూ జనసేన పార్టీ తరఫున నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రస్తుతం నర్సీపట్నం నియోజకవర్గ పి.ఓ.సి.గా ఉన్న రాజాన సూర్య చంద్ర ను ఆ బాధ్యతల నుంచి తొలగించారు. ఆ స్థానంలో కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ లకు నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయ బాధ్యతలు తక్షణమే అమల్లోకి వస్తాయని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది.

# పారదర్శక రీతిలో ఎన్నికలను నిర్వహించాలి.

**అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎన్నికల పరిశీలకులు.**




**విశాఖపట్టణం, పెన్ సత్తా, అక్టోబర్ 19:** జిల్లాలో జరగనున్న గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శక రీతిలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల, వ్యయ పరిశీలకులు ఎ. భార్గవ తేజ, పి. వెంకట సందీప్ రెడ్డి సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో జేసీ విద్యాధరి, స్థానిక అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించిన వారు పలు అంశాల పై దిశానిర్దేశం చేశారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ క్రమంలో జాయింట్ కలెక్టర్ జిల్లాలో చేస్తున్న ఏర్పాట్లను వారికి వివరించారు. నాలుగు జడ్పీటీసీ, 53 ఎంపీటీసీ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన పరిశీలకులు పలు అంశాల పై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో జాగ్రత్తగా వ్యవహరించాలని, అభ్యర్థుల వ్యయం పై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాల పై అందరూ అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, జడ్పీ సీఈవో నారాయణ మూర్తి, డిప్యూటీ సీఈవో సందీప్ పాల్గొన్నారు.జడ్పీలో సాగిన శిక్షణ ప్రక్రియ పరిశీలన. పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ ప్రక్రియను పరిశీలకులు భార్గవ తేజ, సందీప్ రెడ్డి పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ తో కలిసి శిబిరాన్ని సందర్శించి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఎంసీసీ, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ, ఇతర బృందాల అధికారులకు నిర్వహించిన శిక్షణ శిబిరాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది అందరూ అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ క్రమంలో సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు.

# గంజాయి అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్.

**గంజాయి అక్రమ రవాణా పై జిల్లా పోలీసుల ఉక్కుపాదం.**

**రూ. 1.33 కోట్ల విలు వైన 230 కేజీల గంజాయి, కార్లు, బైకులు, నగదు స్వాధీనం.**

**పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన ఎస్పీ తుహిన్ సిన్హా.**

**నర్సీపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 19:** అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసులు తెలిపిన ఘటన వివరాలు: ఎస్పీ తుహీన్ సిన్హా, నర్సీపట్నం ఎస్డీపీఓ పి.శ్రీనివాస రావు కి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ఎల్.రేవతమ్మ, ఎస్సై పి.రాజారావు, పోలీస్ సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 19-10-2026 సోమవారం ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో, నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ శివారు అడ్డదారుల్లో వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా వస్తున్న ఒక ఎర్టిగా కారు, దానికి పైలట్లుగా ఉన్న రెండు మోటార్ సైకిళ్లను అడ్డుకున్నారు. పోలీసుల తనిఖీల్లో కారులో అక్రమంగా తరలిస్తున్న 230 కేజీల గంజాయిని గుర్తించి, తరలిస్తున్న ఐదుగురు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా అదుపు లోకి తీసుకున్నారు. దీని పై నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు.



? పట్టుబడిన నిందితుల వివరాలు: ?శశి కుమార్ (52), తండ్రి: దొరయికన్ను, వృత్తి: డ్రైవర్, అన్నై సేవకామి నగర్, రామనాథపురం, తంజావూరు జిల్లా, తమిళనాడు (ఏ-1). పాంగి సుబ్బారావు ఉరఫ్ చందు (21), తండ్రి దుంబ్రి, కిల్లంకోట పంచాయతీ, జి. మాడుగుల మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా (ఏ-2). వంతల చంటి బాబు (27), తండ్రి: బిర్సు, అన్నవరం కాలనీ, చింతపల్లి మండలం, ఏస్సార్ జిల్లా (ఏ-3). అమల రాజ్ (36), తండ్రి ఇషిటోర్, వెరూర్ గ్రామం, తమిళనాడు (ఏ-4). మణికందన్ చంద్రకుమార్ ఉరఫ్ రాహుల్ (22), తండ్రి: చంద్రకుమార్, శ్రీలంక శరణార్థుల శిబిరం, మరక్కాణం, విల్లుపురం జిల్లా, తమిళనాడు (ఏ-5) లు వున్నారు. శశికుమార్ తమిళనాడుకు చెందిన ప్రధాన గంజాయి వ్యాపారి. ఏపీ లోని ఏజెన్సీ, ఒడిశా ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి చెన్నై, కోయంబత్తూరు, తంజావూరులతో పాటు శ్రీలంకకు తరలించి చిన్న చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ భారీ లాభాలు గడించేవాడు. ?2024 లో పుదుకోట్టై జిల్లా జైలులో శశి కుమార్ కి చంటిబాబు లకు పరిచయం ఏర్పడింది. జైలు నుంచి బయటకు వచ్చాక వీరిద్దరూ సంప్రదించుకున్నారు. ?చంటిబాబు తన స్నేహితుడైన పాంగి సుబ్బారావు తో కలిసి ఒడిశా లోని జంతాపాయి గ్రామంలో కిలో రూ.5,000/- చొప్పున 230 కేజీల గంజాయిని కొనుగోలు చేసి జి.మాడుగుల మండలం అలగం గ్రామంలో దాచారు. ?అనంతరం శశి కుమార్ తన అనుచరులైన అమల రాజ్, చంద్ర కుమార్ లతో కలిసి పుదుచ్చేరి రిజిస్ట్రేషన్ గల ఎర్టిగా కారులో వచ్చి గంజాయిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంలో తెల్లవారుజామున 10 ప్లాస్టిక్ గోనె సంచులలో నింపిన 230 కేజీల గంజాయిని ఎర్టిగా కారులో పెట్టుకుని, పోలీసుల నిఘా తప్పించేందుకు ముందుగా రెండు మోటార్ సైకిళ్లతో పైలటింగ్ చేస్తూ వస్తుండగా గబ్బాడ గ్రామ శివార్లలో పోలీసులు పట్టుకున్నారు. ?ఈ దాడిలో ప్రతిభ కనబరిచిన నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, ఎస్సై పి.రాజారావు, ఎస్సై పి.రామారావు, ఎస్సై వి.రిషికేశ్వరరావులతో పాటు హెడ్ కానిస్టేబుల్ కొండబాబు, కానిస్టేబుళ్లు నవీన్, శివ, సాయి, ఆదినారాయణ, స్పెషల్ పార్టీ పీసీలు చిన్నారావు, సంతోష్, హోంగార్డులు రాము, దేవేంద్రలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు పాల్పడే వారి పై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

# నగరంలో ప్రచార భేరి మోగించిన కూటమి.



48 వ డివిజన్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్. ప్రచారంలో ముందుగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కూటమి నాయకులు. అనంతరం ఇంటింటికీ తిరిగిన సత్య కుమార్, దగ్గుపాటి ప్రసాద్, మేయర్ అభ్యర్థి అజేష్, 48 వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సంగీత లను గెలిపించాలని విజ్ఞప్తి. ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కూటమి శ్రేణులు.ఎన్నికల విషయంలో జగన్ చేసిన వ్యాఖ్యల పై సత్య కుమార్ తీవ్ర ఆగ్రహం. గతంతో చేసిన అరాచకాలు మర్చిపోయి జగన్ మాట్లాడుతున్నారన్నారు. నవ్విపోదురుగాకా నాకేంటి సిగ్గు అన్న విధంగా ఉంది ఆయన తీరు. ఆయన రెచ్చ గొడుతారు, కవ్వింపులు చేస్తారు, మళ్లీ ఆయనే ఫిర్యాదు చేస్తారు. ఓటమి భయం తోనే జగన్ గొడవలు రేపుతున్నారు, రాష్ట్రంలో గంజాయి బ్యాచ్ లను జగనే తెచ్చారు. వ్యవస్థలను అవమానిస్తూ జగన్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారు, మళ్లీ ఫ్యాక్షన్ కక్షలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. జగన్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే భూస్థాపితం తప్పదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హామీకి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. కేంద్రం, రాష్ట్రం, అలాగే స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉండాలి, త్రిబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే వేగంగా అభివృద్ధి. రెండున్నరేళ్లలో 1,300 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు, 300 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తి చేశాం అన్నారు. రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాలు వచ్చాయి. పుట్ట పర్తికి యుద్ధ విమానాల పరిశ్రమ తరలివచ్చింది, హంద్రీనీవా నీరు కుప్పం, మడకశిర వరకు తీసుకెళ్లాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత ప్రగతి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ఒక సామాన్య మధ్య తరగతికి చెందిన బీసీ వ్యక్తి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ అవకాశం ఇచ్చారు. గత ప్రభుత్వం యువత జీవితాలను నాశనం చేసింది. యువతను గంజాయి, దందాల వైపు నడిపించారు. విధ్వంసాలు చేసినందుకే 11 సీట్లకు పరిమితం చేశారు. కేంద్ర సహకారం తోనే గతంలో 300 కోట్ల బ్రిడ్జి నిర్మాణం. అనంతపురం నగరాన్ని క్లీన్ గా తీర్చిదిద్దుతాం. గెలిచిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తాం అని అజేష్ యాదవ్ తెలిపారు.

# టీడీపీ లోకి వైకాపా శ్రేణులు..

- ఉయ్యాలపేట నుంచి 15 కుటుంబాల చేరిక.
- నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరిక.



**కోటబొమ్మాళి, పెన్ సత్తా, అక్టోబర్ 19:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వైకాపాకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని టీడీపీ వర్గాలు తెలిపాయి. టెక్కలి నియోజకవర్గ పరిధి లోని నాలుగు మండలాల్లోనూ ఈ చేరికలు కొనసాగుతున్నాయి.సోమవారం నిమ్మాడ లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో నందిగాం మండలం ఉయ్యాలపేట గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా గేదెల అప్పన్న, గేదెల మల్లేసు, మధు, లక్ష్మీనారాయణ, రాజేష్, కామేష్, గంగాధర్, హరికృష్ణ, శ్యామ్‌సుందర్, అప్పన్న తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఉయ్యాలపేటకు చెందిన 15 కుటుంబాలు టీడీపీలో చేరడంతో గ్రామంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని టీడీపీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ లోకి వలసలు.

ప్రతి ఓటు కీలకమే గంటా.





**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 19**: ఆనందపురంలో వైసీపీ కి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థి మీసాల పైడిరాజు సహా పలువురు నాయకులు, కార్యకర్తలు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. పది రోజుల క్రితం కోరుకొండ ప్రసాద్ నేతృత్వంలో శొంఠ్యాం గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు చేరగా.. తాజాగా రౌతు గోపీ, కెల్ల శ్రీను, లండ రామారావు, అక్కరమాని రాంబాబు, నడుపూరు పైడిరాజు సహా 200 మందికి పసుపు కండువాలు కప్పి గంటా పార్టీ లోకి ఆహ్వానించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అనేకమంది వైసీపీ నేతలు టీడీపీ లోకి చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు నమోదయ్యేలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో భీమిలి ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, లొడగల వెంకట్రావు, బి.ఆర్.బి. నాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, గంట్రెడ్డి సోమినాయుడు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేట్ అభ్యర్థులతో అభ్యర్థులతో గంటా సమావేశం అయ్యారు. సమావేశంలో గంటా మాట్లాడుటూ ప్రతి ఓటు కీలకం అన్నారు. ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, అభ్యర్థులు అన్ని ఇళ్లను విధిగా సందర్శించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి, మధురవాడ జోన్ల లోని 12 మంది కార్పొరేట్ అభ్యర్థులతో ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎవరూ తేలికగా తీసుకోవద్దని, సాధారణ ఎన్నికల స్థాయి మెజారిటీలు పునరావృతం కావాలన్నారు. అభ్యర్థుల సహాయం కోసం ప్రత్యేక సెల్ కూడా అందుబాటులో ఉంటుందని చెప్పారు. పార్టీ పరంగా పోటీ నామినేషన్ల ఉపసంహరణకు కృషి చేస్తానన్నారు. సమన్వయం కోసం మేయర్ అభ్యర్థితో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భీమిలి ఇంచార్జి చిక్కాల విజయ్ బాబు, అభ్యర్థులు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, నాగోతి రూపకుమారి, పిల్లా రేవతి, గరే సదానంద, మన్యాల సురేష్, గరే జ్యోతి, పాసి సుస్మిత, గరికిన సుధ, బోయి రమాదేవి, ఇప్పాక వరలక్ష్మి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### నూకాంబికను దర్శించుకున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి.





**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 19:** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, అనకాపల్లి గవరపాలెంలో వెలసిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. ?ఆలయానికి విచ్చేసిన ఐజీ కి ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కర్పూర హారతిని స్వీకరించారు. అనంతరం ఆలయ మర్యాదలతో పండితుల వేదాశీర్వచనం మధ్య ఐజీ గోపీనాథ్ జట్టి ని శాలువాతో ఘనంగా సత్కరించి, నూకాంబిక అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, అమ్మవారి దివ్య చిత్రపటాన్ని బహుకరించారు. ?ఈ కార్యక్రమంలో ?పీలా నాగశ్రీను (గొల్ల బాబు) – దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్, ?ప్రేమ కుమార్ అనకాపల్లి టౌన్ సీఐ, ?నాగేశ్వర రావు అనకాపల్లి ట్రాఫిక్ సీఐ, ?ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయం పై ప్రత్యేక నిఘా పెట్టాలి.



- ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రవీంద్ర ధామ.
- నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి.
- జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో అధికారులు నిబంధనలు పక్కాగా అమలు చేయాలి.
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 19:** జిల్లాలో జరగబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో అధికారులు తమ బాధ్యతలను అత్యంత అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్, జిల్లా పరిషత్, పంచాయితీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఆర్ వో లు, ఏ ఈ ఆర్ వో లు, జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రవీంద్ర ధామ, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ లతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అధికారులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అధికారుల పై ఎలాంటి ఆరోపణలు రాకుండా, తాము నిబంధనల ప్రకారమే పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని నిరూపించు కోవడానికి వీడియోగ్రఫీ రక్షణ కవచంలా పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో ప్రతి అభ్యర్థికీ క్రమశిక్షణ, సమాన స్థాయి అవకాశం అందించడమే అధికారుల బాధ్యత అన్నారు. అభ్యర్థులందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తించేలా చూడాలని, అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును ఖర్చుల పరిశీలకులు నిశితంగా గమనించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన పరిమితి లోపులోనే ఖర్చులు ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందిని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిబంధనల మేరకు పర్యవేక్షిస్తేనే అభ్యర్థుల్లో ఖర్చుల పై ఆటోమేటిగ్గా సెల్ఫ్ కంట్రోల్ వస్తుందని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ పెట్టే ఖర్చులు వేరు, అభ్యర్థి పెట్టే ఖర్చులు వేరని, ప్రధాన ప్రకటనలు పార్టీ స్థాయిలో ఉంటాయని, అభ్యర్థులు తమ పరిధిలోని ఖర్చులను నిబంధనలకు లోబడి స్పష్టంగా చూపించాలని పేర్కొన్నారు. అధికారుల ఉనికి, ఎన్నికల పరిశీలకులు మరియు అధికారుల పర్యవేక్షణ ఉంటే అభ్యర్థుల్లో నియంత్రణ ఉంటుందని స్పష్టం చేశారు. అక్టోబర్ 21 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ మై, నవంబర్ 3 వ తేదీ వరకు జరిగే ఈ ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ తెలియజేశారు. ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రవీంద్ర ధామ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిర్వహించే వివిధ ఈవెంట్లకు సంబంధించిన వీడియోలను ముందుగానే రికార్డ్ చేసి ఉంచుకోవాలని, ఆ వీడియోల ద్వారా అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన అనేక వివరాలను గుర్తించవచ్చని తెలిపారు. ప్రచారాల వీడియోలు సభల్లో లేదా ర్యాలీలలో ఉపయోగిస్తున్న వస్తువులు, అంశాల పై ప్రత్యేకంగా దృష్టి పెట్టేలా ఉండాలని, అప్పుడే ఖర్చులను సరిగ్గా లెక్కించడానికి వీలవుతుందన్నారు. ర్యాలీలలో పాల్గొనే వాహనాలకు సంబంధించి వ్యక్తిగత వాహనాలు, స్వచ్ఛందంగా పాల్గొనే వాహనాలను ఖర్చుల కింద లెక్కించాలా వద్దా అనే దాని పై స్పష్టత ఉండాలి. ఎలాంటి జెండాలు, అభ్యర్థుల ఫోటోలు లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనే వాటిని మినహాయించవచ్చని, వ్యక్తిగత వాహనాలు వాడినప్పుడు డ్రైవర్ జీతం, డీజిల్ ఖర్చులను ఖర్చుల జాబితాలో చేర్చాల్సి ఉంటుందని చెప్పారు. గరిష్ట ఖచ్చితత్వంతో అన్ని ఖర్చులను అకౌంట్ చేయాలని సూచించారు. అభ్యర్థుల ఖర్చుల విషయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌ల పర్యవేక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, వీఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు, జిల్లా అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు పాల్గొన్నారు.

# పరిషత్ ఎన్నికలకు సర్వం సిద్ధం.

- అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ.
- 53 ఎంపీటీసీ, 04 జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు.
- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 19:** విశాఖపట్నం జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ వెల్లడించారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసర మైన ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలోని నాలుగు జడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 19 న వెలువడిన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం 21 న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 23 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అని, 24 న పరిశీలన ఉంటుందని చెప్పారు. నవంబర్ 3 న పోలింగ్, 5 న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటుందని వివరించారు. నవంబర్ 7 న పరోక్ష ఎన్నికల నోటీసు, 11 న పరోక్ష ఎన్నికల ప్రత్యేక సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారని, జడ్పీ సీఈవో అదనపు ఎన్నికల అథారిటీగా ఉంటారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం 16 జోన్లను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 203 పోలింగ్ కేంద్రాలను సుమారు 106 ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు 1,462 మంది సిబ్బందిని నియమించామని, పోలింగ్ సామగ్రి తరలింపు కోసం 25 రూట్లను గుర్తించామని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పర్యవేక్షించేందుకు నాలుగు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్లు, నాలుగు స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, రెండు వీడియో వీక్షణ బృందాలు, ఐదు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు, ఐదు సింగిల్ విండో క్లియరెన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల వ్యయ పరిమితి ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించినట్లు పేర్కొంటూ అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నామినేషన్లు పరిషత్ ఎన్నికల్లో భాగంగా జడ్పీటీసీ అభ్యర్థులు జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో ఛాంబర్లో, ఎంపీటీసీ అభ్యర్థులు ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లోని ఆర్వో ఛాంబర్లలో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఇప్పటికే ఆయా ఆర్వోలను నియమించినట్లు పేర్కొన్నారు. పారదర్శక ఎన్నికల ప్రక్రియకు, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.



# జెడ్పీ చైర్మన్ రేస్ లో మాజీ ఎంపీపీ.



వైసిపి అధిష్టానం గ్రీన్ సిగ్నల్!

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 19:** అనకాపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాన్ని బిసి మహిళకు కేటాయించడంతో అందరూ చూపు మాజీ ఎంపీపీ వైపు మరలింది. సుదీర్ఘకాలం వైయస్సార్సీపి సిఇసి సభ్యునిగా కొనసాగిన పయిల శ్రీనివాస్, ప్రస్తుతం మాడుగుల నియోజకవర్గానికి ఆ పార్టీ పరిశీలకునుగా పనిచేస్తున్నారు. అధికారం ఉన్నప్పుడు జరిగిన ఎన్నికల్లో తన భార్యనే పరవాడ ఎంపీపీ చేసిన శ్రీనివాస్ ఇప్పుడు పార్టీ గడ్డు కాలంలో గట్టెక్కించే యత్నానికి తెర లేపారు. తన భార్య మాజీ ఎంపీపీ వెంకట పద్మలక్ష్మిని పరవాడ జడ్పీటిసిగా పోటీలోకి నిలపాలని భావిస్తున్నాడు. గతంలో తన తండ్రి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పయిల అప్పల నాయుడు పరవాడ నుంచి జడ్పీటిసిగా ఎన్నికైనప్పటికీ, విశాఖ జడ్పీ చైర్మన్ పదవి న్యాయ వివాదంలో చిక్కుకోవడంతో ఆయన ప్రమాణస్వీకారం చేయకుండానే పదవి కాలం ముగిసింది.
ఇప్పుడు అన్ని పవనాలు అనుకూలిస్తే తన భార్యను అనకాపల్లి జడ్పీ చైర్మన్ రేసులో నిలిపి, పరవాడ జడ్పీటిసి స్థానానికి పోటీ పెట్టాలని ఆ పార్టీ అన్ని వర్గాల నుంచి ఒత్తిడి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెందుర్తి అసెంబ్లీ టికెట్ ను సైతం ఆశిస్తున్న పయిల శ్రీనివాస్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పార్టీ క్యాడర్ నుంచి తీవ్ర ఒత్తిడి. ప్రస్తుతం పరవాడ జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎన్నికలు పయిల శ్రీనివాస్ కు అగ్నిపరీక్షగా చెబుతున్నారు.

# ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ఆవర్తనం, అరేబియా మహా సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావం కారణంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అక్టోబర్ 24 వరకు కేరళ, మహే, లక్షద్వీప్, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో కూడా అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని తెలిపింది. అలాగే ఆ సమయంలో గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాలలో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని చెప్పింది. దేశవ్యాప్తంగా ఉన్న వాతావరణ పరిస్థితులను ఐఎండీ సోమవారం అంచనా వేసింది.



### ఢిల్లీ పరిసర రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు

వాయువ్య, మధ్య, తూర్పు, ఈశాన్య, ఉత్తర భారతదేశంలో ఈ వారం మొత్తం పొడి, స్థిరమైన వాతావరణం ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది బహిరంగ పండగ కార్యక్రమాలకు అనువైన పరిస్థితులను అందిస్తుందని అభిప్రాయపడింది. హరియాణా, చండీగఢ్, ఢిల్లీలో పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని స్పష్టం చేసింది. తద్వారా బహిరంగ వేడుకలు, ఫుడ్ స్టాల్స్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం లేదని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో ఎండ కారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 31డిగ్రీల నుంచి 34డిగ్రీల మధ్య ఉంటాయని పేర్కొంది. అయితే సాయంత్రం సమయానికి వాతావరణం చల్లబడుతుందని వివరించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు ఆహ్లాదకరమైన 18డిగ్రీల-20డిగ్రీల పరిధికి పడిపోతాయని చెప్పింది. ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 135గా ఉందని, ఛావ్లా (210), చాందినీ చౌక్ (209), ఆర్కే పురం (207) వంటి రద్దీగా ఉండే ప్రాంతాలు పేలవమైన (ఆరెంజ్) కేటగిరిలోకి పడిపోయాయని వెల్లడించింది.

### ఐఎండీ అంచనా ప్రకారం

ఉత్తరాదిన ఉన్న పొడి వాతావరణ పరిస్థితులకు భిన్నంగా దక్షిణాదిలో వర్షాలు దంచికొట్టనున్నాయి. అక్టోబర్ 24 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళ, దక్షిణ కర్ణాటక ప్రాంతాలలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయి.

### వాయువ్య, మధ్య భారతదేశం

పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌తో సహా వాయువ్య, మధ్య భారతదేశంలోని విశాలమైన మైదాన ప్రాంతాలలో వాతావరణం పొడిగా ఉంటుంది. గత 24 గంటల్లో పశ్చిమ మధ్యప్రదేశ్‌లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసినప్పటికీ (గుణలో 12 సెం.మీ. వర్షపాతం నమోదైంది), ఈ వారం మిగిలిన రోజుల్లో పొడి వాతావరణం ఉంటుంది.

### తూర్పు, ఈశాన్య భారతదేశం

రాబోయే రోజుల్లో తూర్పు, ఈశాన్య భారత దేశంలోనూ పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయి. బంగాల్, ఒడిశా, బిహార్, అసోంలలో పండుగ వేడుకలకు వాతావరణం అనుకూలంగా ఉంటుంది. అసోం, మేఘాలయ, బంగాల్, సిక్కిం, రాజస్థాన్‌లలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఉదయం పూట వేడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని ఐఎండీ అంచనా వేసింది.

### పశ్చిమంలోనూ పొడి వాతావరణమే

పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం ఉంటుంది. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో దేశంలోనే అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 39.9డిగ్రీలుగా నమోదైంది. సౌరాష్ట్ర, కచ్, గుజరాత్ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు, కొంకణ్, గోవా తీర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి (రత్నగిరిలో 1 సెం.మీ వర్షపాతం నమోదైంది). అయితే, రాబోయే రోజుల్లో పశ్చిమ భారతదేశమంతటా పొడి వాతావరణమే కొనసాగే అవకాశం ఉంది. దక్షిణాదిలో మినహా దేశంలోని అన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణ ఉండనుందని ఐఎండీ పేర్కొంది.

# 1 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అత్యాచార బాధితురాలికి హైకోర్టు అనుమతి

16 ఏళ్ల లైంగిక దాడి బాధితురాలైన మైనర్ బాలికకు 31 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకునేందుకు ఢిల్లీ హైకోర్టు అనుమతి మంజూరు చేసింది. సాధారణంగా మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ప్రకారం- సాధారణ కేసుల్లో 20 వారాలు, రేప్ బాధితులు వంటి ప్రత్యేక వర్గాలకు 24 వారాల వరకు మాత్రమే గర్భస్రావానికి చట్టపరమైన అనుమతి ఉంటుంది. అయితే మైనర్ బాధితురాలి శారీరక, మానసిక పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని కోర్టు ఈ మినహాయింపు ఇచ్చింది. దీంతో ఆ బాలికకు ఉపశమనం లభించింది. బాలిక కౌమార దశలో ఉన్న సమయంలో ప్రసవం, శిశువు పెంపకం వంటి బాధ్యతలు మోయాలని ఆశించడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ మినీ పుష్కర్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. ప్రెగ్నెన్సీ కొనసాగితే తనకు తీవ్రమైన మానసిక వేదన కలుగుతుందని బాధితురాలు, ఆమె తల్లి పేర్కొంటూ అబార్షన్‌కు అనుమతి ఇవ్వాలని కోర్టును ఆదేశించారు. మైనర్ బాలిక అత్యాచారానికి గురైన సందర్భంలో ప్రెగ్నెన్సీని కొనసాగించాలా? వద్దా? అనే అంశాన్ని కేవలం లైంగిక దాడికి గురైన మహిళ హక్కుగా మాత్రమే చూడలేమని హైకోర్టు పేర్కొంది. గర్భాన్ని తొలగించడానికి అనుమతి నిరాకరిస్తే బాధితురాలి గౌరవప్రదమైన జీవనంపై ప్రభావం పడుతుందని, అందువల్లే ఇది మానవ హక్కులకు సంబంధించిన అంశం కూడా అని స్పష్టం చేసింది. ఇంకా బాలికే స్వయంగా కౌమార దశలో ఉన్నప్పుడు ఆమెపై ప్రసవం, పిల్లల పెంపకం బాధ్యతల్ని మోపడం సముచితం కాదని జస్టిస్ మినీ పుష్కర్ణ వ్యాఖ్యానించారు. అందుకే బాధితురాలి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించారు.




### 24 వారాల వరకే అబార్షన్‌కు ఛాన్స్!

ఇక్కడ ప్రెగ్నెన్సీ 31 వారాలకు చేరుకున్న నేపథ్యంలో కోర్టు ఈ కేసులో వైద్యపరమైన అంశాల్ని కూడా పరిశీలించింది. మెడికల్ బోర్డ్ రిపోర్ట్ ప్రకారం అబార్షన్ చేసేందుకు ఆ బాలిక శరీరం వైద్యపరంగా ఫిట్‌గానే ఉందని తెలిసింది. ఈ నివేదికను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, బాధితురాలి విజ్ఞప్తిని ఆమోదించింది. సాధారణ పరిస్థితుల్లో గర్భధారణ 20 వారాల వరకు, అత్యాచార బాధితులతో సహా కొన్ని నిర్దిష్ట కేసులకు సంబంధించి 24 వారాల వరకు గర్భ స్రావానికి మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (మీపా) చట్టం అనుమతిస్తుంది. అయితే ఈ కేసులో ప్రెగ్నెన్సీ 31 వారాలకు చేరుకోవడంతో మెడికల్ బోర్డు అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రత్యేకంగా అనుమతి ఇచ్చింది. 'బాధితురాలు స్వయంగా కౌమార దశలో ఉన్నప్పుడు, ఆమెపై ప్రసవ భారాన్ని లేదా పెంపకం భారాన్ని మోపడం ఏమాత్రం సమర్థనీయం కాదు. రేప్ బాధితురాలైన మైనర్ గర్భాన్ని తొలగించడం కేవలం చట్టపరమైన హక్కు మాత్రమే కాదు, రాజ్యాంగం అందించిన గౌరవప్రదమైన జీవనానికి సంబం ధించిన మానవ హక్కు.' అని జస్టిస్ మినీ పుష్కర్ణ తెలిపారు.

### వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి- పిండాన్ని భద్రపరచాలి!

బాధితురాలి ఇప్పటికే ఢిల్లీలోని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చేరినట్లు కోర్టుకు తెలియజేశారు. గర్భధారణను ముగించే ప్రక్రియలో భాగంగా, ఆమె పిండ కణజాలాన్ని భద్రపరచాలని హైకోర్టు ఆదేశించింది. అత్యాచారానికి సంబంధించిన క్రిమినల్ కేసులో అవసరమైన డీఎన్ఏ పరీక్షల కోసం ఈ నమూనాలు ఉపయోగపడతాయని తెలిపింది. ఇక్కడ వైద్య ప్రక్రియకు అయ్యే ఖర్చులు అన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ అబార్షన్ సమయంలో శిశువు సజీవంగా పుట్టే పరిస్థితి ఏర్పడితే గనుక, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ శిశువుకు సాధ్యమైనంత వైద్య సహాయం అందేలా చూడాలని కోర్టు ఆదేశించింది. అలాంటి పరిస్థితుల్లో బాలిక, ఆమె కుటుంబం అభిప్రాయం మేరకు- చట్టాలకు అనుగుణంగా శిశువును దత్తతకు ఇచ్చే అవకాశం కల్పించాలని పేర్కొంది. ఇక్కడ బాధితురాలి గుర్తింపును పూర్తిగా రహస్యంగా ఉంచాలని స్పష్టం చేసింది. అత్యాచారం కారణంగా గర్భం దాల్చిన బాలిక తరఫున దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రెగ్నెన్సీ కొనసాగించడం వల్ల బాలిక తీవ్ర మానసిక క్షోభకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె, ఆమె తల్లి కోర్టుకు వివరించారు. బాలిక వయస్సు, మెడికల్ బోర్డు రిపోర్ట్, ఆమె మానసిక పరిస్థితి, గౌరవప్రదమైన జీవనం వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకొని గర్భస్రావానికి అనుమతి ఇచ్చింది.

## షైదుబాయ్ ఘటన: ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్

తీవ్ర ప్రమాదం నుంచి షైదుబాయ్ విమానాన్ని ఓ ప్లంబర్ తన సమయస్ఫూర్తితో కాపాడారంటూ వస్తున్న వార్తలను ఆ విమాన పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందించారు. ఆ ప్లంబర్ గురించి తనకు కనీస సమాచారం కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూఏఈలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న పైలట్ స్మిత్, అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల షైదుబాయ్ విమానంలో ఎమర్జెన్సీ తలెత్తిన సమయంలో, ప్రయాణికుడిగా ఉన్న యానివ్ హయూన్ అనే ప్లంబర్ తన సాహసంతో ప్రమాదాన్ని నివారించినట్లు వార్తలు వచ్చాయి. 'ఎయిర్ క్రాష్ ఇన్వెస్టిగేషన్' అనే టీవీ షోలో చూసిన అంశాలను ఆధారంగా చేసుకుని, కంట్రోల్ స్టిక్స్‌ను వెనక్కి లాగి విమానాన్ని స్థిరపరిచానని హయూన్ గతంలో పేర్కొన్నారు. అనంతరం విధుల్లో లేని మరో పైలట్ సహాయంతో విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు వివరించడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ కథనాలపై కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందిస్తూ, "నిజం చెప్పాలంటే ఆ ప్లంబర్ ఉదంతం గురించి నాకేమీ తెలియదు. విమానంపై ఆకస్మిక దాడి జరిగినప్పుడు, అది కూలిపోకుండా కాపాడేందుకే నేను సర్వశక్తులు ఒడ్డాను. నన్ను నేను రక్షించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించాను" అని వెల్లడించారు. విమానం కెప్టెన్ నియంత్రణలోనే ఉందంటూ ఓ సీనియర్ అధికారి చెప్పిన మాటలు మాత్రమే తనకు గుర్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక ప్లంబర్ విమానాన్ని ల్యాండ్ చేయగలడా అనే ఊహాగానాలపై తాను స్పందించబోనని ఆయన స్పష్టం చేశారు. దాడి జరిగిన తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు తనకు పూర్తిగా గుర్తులేవని కెప్టెన్ స్మిత్ వివరించారు. తీవ్రమైన దాడి జరుగుతున్నప్పటికీ, ఎంతో శ్రమించి తన సీట్ బెల్ట్ విప్పుకుని కాక్‌పిట్ తలుపులు తెరిచినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు.

## దేశంలోనే అతిపెద్ద గ్యాంగ్‌స్టర్‌ను తమ అల్లుడిగా చేసుకున్నారు

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై జరిగిన కాల్పుల ఘటనపై ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. దేశంలో నేరాలు, భద్రత విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించారు. నేర కార్యకలాపాలు నిర్వహించడానికి కేంద్రం ఒక గ్యాంగ్‌స్టర్‌కు సౌకర్యాలు కల్పించిందని ఆరోపించారు. బీజేపీ (ఎన్‌డీఏ) సొంతంగా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ శాంతిభద్రతలను కాపాడుకోలేకపోతోందని మండిపడ్డారు. దేశంలోనే అతిపెద్ద గ్యాంగ్‌స్టర్‌ను (లారెన్స్ బిష్ణోయ్) అల్లుడిలా చూసుకుంటూ, దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నేరాలకు పాల్పడటానికి అతడికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. త్వరలో జరగబోయే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల గురించి కూడా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అక్కడ కమలం పార్టీకి ఓటు వేయడమంటే పంజాబ్‌లోకి గ్యాంగ్‌స్టర్ (లారెన్స్ బిష్ణోయ్)ను ఆహ్వానించడమేనని హెచ్చరించారు. ఈ విషయం పంజాబ్ ప్రజలకి తెలుసన్నారు. మరికొద్ది రోజుల్లో బీజేపీకి చెందిన వ్యక్తులు శాంతి భద్రతలపై ఉపన్యాసాలు ఇవ్వడానికి పంజాబ్‌కు వస్తారని ఎద్దేవా చేశారు.

### కాల్పులకు పాల్పడినవారిని, వారి వెనుకున్నవారిని వదిలిపెట్టం: సీఎం ఫడణవీస్

నటుడు టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన కాల్పుల ఘటనకు బాధ్యులైన వారిని, వారిని వెనుక నుంచి నడిపిన వ్యక్తులను ముంబయి పోలీసులు పట్టుకుంటారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. ఇటువంటి చర్యలను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. నిందితుల గుర్తింపునకు సంబంధించి పోలీసులకు కీలక ఆధారాలు లభించాయని, త్వరలోనే వారిని అరెస్టు చేస్తారని చెప్పారు. నిందితులు మహారాష్ట్ర వెలుపల నుంచి బహుశా విదేశాల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. నిందితులను పట్టుకునేందుకు ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోవడంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థల సాయం కూడా తీసుకుంటామని అన్నారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే



యుద్ధాన్ని ముగించేందుకు తాము దౌత్యపరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, రష్యా మాత్రం దాడులతోనే సమాధానమిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ కోసం వచ్చిన ప్రతి ప్రతిపాదనకు తాము సానుకూలంగా స్పందించామని, కానీ రష్యా హింసామార్గం వీడటం లేదని ఆయన ఆరోపించారు. రష్యా సైన్యం బాలిస్టిక్ క్షిపణులు, వివిధ రకాల డ్రోన్లతో కీవ్‌తో పాటు పలు నగరాలపై విరుచుకుపడిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా తాము ఎదురుదాడికి దిగాల్సి వస్తోందని చెప్పారు. విన్నిట్సియా, కీవ్, మైకోలైవ్, ఖార్కివ్, ఒడెస్సా సహా 11 ప్రాంతాల్లోని ఇంధన మౌలిక సదుపాయాల కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని, వీటిలో పదికి పైగా కేంద్రాలు ధ్వంసమయ్యాయని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. "మేం ఈ యుద్ధాన్ని ఎన్నడూ కోరుకోలేదు. గౌరవప్రదంగా యుద్ధాన్ని ముగించేందుకు మా మిత్ర దేశాలు చేసిన ప్రతి ప్రయత్నాన్ని స్వాగతించాం. కానీ రష్యా మాత్రం పదేపదే బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ దాడులు, హత్యలతోనే ప్రతిస్పందిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ఆపేందుకు లేదా ఉద్రిక్తతలను తగ్గించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఏమాత్రం ఆసక్తి లేదని ఆయన విమర్శించారు. గత కొంతకాలంగా అమెరికా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు పరోక్షంగా ప్రయోజనం చేకూరుస్తున్నాయని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాస్కోపై ఉన్న ఆంక్షలను వాషింగ్టన్ సడలించడం, రష్యా నుంచి డీజిల్ దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం చేసుకోవడం వంటి చర్యలను ఆయన తప్పుబట్టారు. రష్యా దాడులకు సంబంధించిన నిఘా సమాచారాన్ని గతంలో పంచుకున్న భాగస్వామ్య దేశాలు, ఇప్పుడు ఆ విషయంలో మౌనం వహిస్తున్నాయని వాపోయారు. అమెరికా తయారీ 'పేట్రియాట్' గగనతల రక్షణ వ్యవస్థల కొరత కూడా తమ దేశాన్ని రక్షణ పరంగా మరింత బలహీన పరిచిందని ఆయన పేర్కొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో సందడిగా మారిన కాట సునీతమ్మ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం





సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అమీన్‌పూర్‌లోని కాట సునీతమ్మ గారి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో తరలివచ్చిన మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, కోలాటాలు, మహిళల ఆనందోత్సాహాలతో పార్టీ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. అనంతరం డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ మహిళలు బతుకమ్మలను ఎత్తుకుని ఊరేగింపుగా చెరువు కట్ట వైపు బయలుదేరారు. ఆటపాటలు, నృత్యాలతో ఉత్సాహంగా సాగిన ఈ ఊరేగింపు పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చింది. అనంతరం సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సోసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్

తెలంగాణ ప్రజానికానికి ,రైతులకు వరంగల్ జిల్లా ఖానాపురం మండల సోసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని కోరారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సోసైటి ద్వారా రైతుల సంక్షేమం ,అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## భారత్ ఫ్రాన్స్ కాదు.. బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

భారత్‌లో పాలన మార్పు కోసం కుట్ర జరుగుతోందన్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. బంగ్లాదేశ్, ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్న పరిణామాలతో భారత్‌లోని నిరసనలను పోల్చడం సరికాదని స్పష్టం చేసింది. దేశంలో ప్రతిపక్షాలు శాంతియుత నిరసనలనే విశ్వసిస్తాయని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వెల్లడించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, భారత్‌లోనూ ఫ్రాన్స్, బంగ్లాదేశ్ తరహా పరిణామాలకు కుట్ర జరిగిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించడంపై ఈ విధంగా స్పందించారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు..
PEN SATTA Telugu Daily
మంగళవారం 20 అక్టోబర్ 2026

## సంపాదకీయం

# కార్బన్ కూటమిలో భారత్?

జులై 31న దేశంలోని సుమారు 490 కంపెనీలు, ఏడు పారిశ్రామిక రంగాల నుంచి, జాతీయ 'కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ స్కీమ్' (సీసీటీఎస్) కింద తమ తొలి వార్షిక కాలుష్య నివేదికలు సమర్పించాయి. 2023 జూన్‌లో నోటిఫై అయి, ఇంతకాలం కాగితాలపైనే ఉన్న ఈ పథకం ఇప్పుడు బైండింగ్ లక్ష్యాలు, జరిమానాలు, నిజమైన సంస్థలతో అమల్లోకి వచ్చింది. అల్యూమినియం, సిమెంట్, క్లోర్-ఆల్కలీ, కాగితం-గుజ్జు, చమురు శుద్ధి, పెట్రోకెమికల్స్, వస్త్ర రంగాల్లో లక్ష్యాలు నిర్దేశితమయ్యాయి; ఇనుము-ఉక్కు రంగంలో సవరించిన ముసాయిదా లక్ష్యాలు జూన్‌లో వెలువడ్డాయి. అక్టోబర్‌లో తొలి కార్బన్ క్రెడిట్ సర్టిఫికెట్ల జారీ, ఆపై నవంబర్ నుంచి జనవరి మధ్య విద్యుత్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడింగ్ మొదలవుతుందని అంచనా; అక్టోబర్ తొలి వారం వరకు ఒక్క సర్టిఫికెట్ కూడా చేతులు మారలేదని నివేదికలు చెబుతున్నాయి. అంటే తొలి లావాదేవీ, భారత కార్బన్ మార్కెట్ రూపకల్పన ఆచరణలో నిలబడుతుందా? అన్నదానికి మొదటి నిజమైన పరీక్ష. ఇంతలో బయట మరో పరిణామం జరిగింది. యూరోపియన్ యూనియన్, చైనా, బ్రెజిల్ మేలో ఫ్లోరెన్స్‌లో 'ఓపెన్ కోయలిషన్ ఆన్ కంప్లయన్స్ కార్బన్ మార్కెట్స్' (ఓసీసీఎం)ను ప్రారంభించాయి; ప్రపంచంలోని నిర్బంధ కార్బన్ మార్కెట్లు ఒకదానితో ఒకటి "మాట్లాడుకునే" తీరును సమన్వయం చేయడం దీని లక్ష్యం. 2025 నవంబర్‌లో బెలెమ్‌లో జరిగిన కాప్30లో ఆమోదం పొందిన ఈ ఆలోచనకు బ్రెజిల్ తొలి రెండేళ్లు అధ్యక్షత వహిస్తుండగా, చైనా, యూరోపియన్ కమిషన్ సహ అధ్యక్షులుగా ఉన్నాయి. జర్మనీ, న్యూజిలాండ్ తొలి కొత్త సభ్యులుగా చేరగా, కెనడా, ఫ్రాన్స్, నార్వే, సింగపూర్, తుర్కియే, బ్రిటన్ తర్వాత చేరాయి; సెప్టెంబర్‌లో వుహాన్‌లో కూటమి తన తొలి కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది. భారత్ మాత్రం ఇప్పటివరకు బయటే ఉంది. అందుకే ప్రశ్న ఇక "మనం కార్బన్ ధరను నిర్మించుకోగలమా" అన్నది కాదు, దాన్ని ఇప్పటికే నిర్మించాం; నిబంధనలు రాసే గదికి వెలుపల కూర్చునే స్తోమత మనకు ఉందా అన్నదే, లేక ఊహించని ప్రమాదాల వల్ల దాన్ని విస్మరించడమే మంచిదా అనేది కూడా ఆలోచించాల్సిందే.

చేరాలన్న వాదనకు రెండు కీలక కారణాలున్నాయి. మొదటిది, ప్రపంచవ్యాప్తంగా కార్బన్ ధర వ్యవస్థల విస్తరణ: ఇప్పటికే 50కి పైగా దేశాలు ఏదోక రూపంలో కార్బన్ ధరను అమలు చేస్తున్నాయి. కార్బన్ ధర ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద ఉద్గారాల తగ్గింపు ఖర్చును కనిష్ఠం చేస్తుందని (ఇది గ్లోబల్ సౌత్‌కు కీలకం), ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ బలహీన వర్గాలపై ప్రభావాన్ని తగ్గిస్తుందని, వేడిగాలులు, వరదలవంటి ప్రభావాలతో ప్రభుత్వ వనరులు ఒత్తిడిలో ఉన్న సమయంలో గణనీయమైన ఆదాయాన్నీ ఇవ్వగలదని ఈ వాదన చెబుతుంది. ఏదో ఒక దశలో ఈ దేశీయ వ్యవస్థల్లో చాలా వాటిని కొంతవరకైనా అనుసంధానం చేస్తారు; కఠిన లక్ష్యాలున్న ప్రాంతాల నుంచి ఆదాయం పొందే అవకాశం ఉన్నందున భారత సీసీటీఎస్‌ను ఇతర వ్యవస్థలతో కలపడం విలువైనదే. రెండో కారణం 'క్లైమేట్ క్లబ్‌లు'. భౌగోళిక రాజకీయాలు ఐక్యరాజ్యసమితి వాతావరణ చర్చలను చీలుస్తున్న నేపథ్యంలో, యూరోపియన్ యూనియన్ 'కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం' (సీబీఏఎం) లాంటి కూటమి ఏర్పడే పక్షంలో సిద్ధంగా ఉండటం అవసరం. కాప్30 అధ్యక్షుడు సమావేశపరిచిన స్వతంత్ర మండలి సందర్భంగా విడుదలైన నివేదిక, సీబీఏఎం కేంద్రంగా ఏర్పడే కూటములకు ప్రత్యామ్నాయ దృశ్యాలను వివరించింది: సభ్యదేశాల్లో ఒకే లేదా భిన్నమైన కార్బన్ ధరలు, సభ్యులకు ప్రోత్సాహకాలు, సభ్యేతరులకు జరిమానాలు. సీబీఏఎం ఇప్పుడు అమల్లో ఉంది; భారత ఎగుమతిదారులకు ఇది ఇప్పటికే వాస్తవం. ఐసీఆర్ఐఈఆర్ జూన్ 2026 పత్రం, టన్నుకు 86 డాలర్ల కార్బన్ ధర వద్ద ఈయూకు భారత ఇనుము-ఉక్కు ఎగుమతులు సుమారు 24 శాతం, అల్యూమినియం వంటి లోహాల ఎగుమతులు సుమారు 10 శాతం తగ్గవచ్చని అంచనా వేసింది. భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందం భారత ఎగుమతులను సీబీఏఎం నుంచి మినహాయించదని నివేదికలు చెబుతున్నాయి; ఉక్కు, అల్యూమినియం రంగాల డీకార్బనైజేషన్‌కు ఈయూ 50 కోట్ల యూరోల సాయం ప్రకటించింది; కార్బన్ మార్కెట్ సహకారాన్ని కొనసాగించడానికి భారత్, యూరోపియన్ కమిషన్ అంగీకరించాయి.

ఈ కూటమిలో చేరడంలో ప్రమాదాలున్నాయా? ఇది కేవలం దేశీయ కంప్లయన్స్ మార్కెట్లు, కార్బన్ ధరల సమన్వయం గురించి; ఏ ఉద్గార తగ్గింపు లక్ష్యాన్నీ, మరే నిర్ణయాన్నీ బలవంతంగా అమలు చేయదు. అయితే చర్చలు పురోగమించే కొద్దీ సభ్యులు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. కూటమి పాలనా నిర్మాణం ఉన్నతస్థాయి సమావేశాలు, కార్యనిర్వాహక సమావేశాలు, థీమాటిక్ వర్కింగ్ గ్రూపులు, సచివాలయంతో ఉంటుంది. అందుకే గదిలో ఉండి చర్చలను తీర్చిదిద్దడం, బయట నుంచి పరిణామాలకు స్పందించడం కంటే ముఖ్యం; ప్రమాదం బయట ఉండటంలోనే ఎక్కువ. బ్రెజిల్ వ్యవస్థాపక సభ్యురాలు, ఇతర సమ భావగల అభివృద్ధి చెందుతున్న దేశాలు సభ్యత్వానికి సిద్ధమవుతుండటం భారత్‌కు భరోసా కావాలి. ఇదే సమయంలో కొన్ని ఆందోళనలనూ నిర్లక్ష్యం చేయరాదు: చైనా సహ-అధ్యక్ష పాత్ర, ఈయూ ప్రమాణాల ప్రభావం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సామర్థ్యం, కొలత, నివేదన, ధృవీకరణ (ఎంఆర్‌వీ) వ్యవస్థల సిద్ధత, భారత సీసీటీఎస్ లక్ష్యాలు ఉద్గార తీవ్రత ఆధారితం కావడం. కాబట్టి భారత్ చేరినా, తన దేశీయ మార్కెట్ రూపకల్పన, ధర పరిమితులు, అభివృద్ధి ప్రాధాన్యాలను కాపాడుకుంటూ, చర్చల్లో గ్లోబల్ సౌత్ గళంగా వ్యవహరించాలి. భవిష్యత్ ప్రపంచంలో కొన్ని అంశాలు ఖాయం: భౌగోళిక రాజకీయాలు చీలికతోనే కొనసాగుతాయి, వాతావరణ చర్చలు అడ్డంకులను ఎదుర్కొంటాయి, కార్బన్ ధరల ప్రాధాన్యం పెరుగుతుంది, పారిస్ ఒప్పంద చట్రం వెలుపలి కృషి కీలకమవుతుంది. ఓసీసీఎం భారత డీకార్బనైజేషన్ ఎంపికలకు సరిపోయే వేదిక, కార్బన్ మార్కెట్ల గురించి తెలుసుకోవడానికే కాక, ఇతర దేశాల కార్బన్ ధర నిర్మాణాలతో, సరిహద్దు కార్బన్ పన్నులతో వ్యవహరించడానికి కూడా. కాబట్టి భారత్ ఈ నిర్ణయాన్ని ఆలస్యం చేయకుండా, సాధ్యమైనంత త్వరగా తీసుకోవడం మంచిది. గదిలో కూర్చున్నవారే నిబంధనలు రాస్తారు, బయట నిలబడినవారు వాటిని పాటించాల్సి వస్తుంది. భారత్ ఇప్పటికే తన కార్బన్ మార్కెట్‌ను నిర్మించుకుంది; ఇక ఆ మార్కెట్ నియమాలను తీర్చిదిద్దే టేబుల్ దగ్గర తన కుర్చీ వేసుకోవాల్సిన సమయం ఇదే!

---

## పనికొచ్చే పలుకు



# భాగస్వామికి నచ్చినట్టు మారడమూ ప్రేమే!

ఈ రోజుల్లో ప్రేమను వెతకడం కంటే.. మనల్ని నిజంగా అర్థం చేసుకునే వ్యక్తిని వెతకడమే పెద్ద ఛాలెంజ్. మన మూడ్‌ను గుర్తించాలి.. చెప్పకుండానే బాధను అర్థం చేసుకోవాలి.. విజయాలను చూసి ఆనందించాలి. అవసరమైనప్పుడు మనకోసం నిలబడాలి. ఇలాంటి లక్షణాలున్న జీవిత భాగస్వామిని చాలామంది కోరుకుంటారు. కానీ, మనం కోరుకునే లక్షణాలు మనలో ఉన్నాయా అన్నదీ ఆలోచించండి.

**"ప్రేమంటే నచ్చిన వ్యక్తిని పొందడమే కాదు.
ఆ వ్యక్తికి నచ్చిన మనిషిగా ఎదగడానికీ ప్రయత్నించడం"**

ఒక చిన్న ఉదాహరణ తీసుకుందాం. ఇద్దరు వ్యక్తులు ప్రేమలో ఉన్నారు. ఇద్దరికీ ఉద్యోగాలున్నాయి. ఇద్దరికీ ఒత్తిళ్లున్నాయి. ఒకరికి పని ఎక్కువై అలసిపోయిన రోజు.. మరొకరు తన సమస్యల చిట్టా విప్పి కూర్చోకుండా, 'నువ్వు రెస్ట్ తీసుకో.. మిగతావి తర్వాత చూద్దాం' అని అంటే, ఆ మాటలో ఎంత ప్రేముందో గమనించండి. ఖరీదైన గిఫ్ట్ ఇవ్వకున్నా.. ఆ క్షణంలో ఆ అవసరాన్ని గుర్తించడమే గొప్ప బహుమతి. నిస్వార్థ ప్రేమంటే మనల్ని మనం పూర్తిగా మర్చిపోయి, ఎదుటివారి కోసం బతకడం కాదు. ఇద్దరి అవసరాలకూ సమానమైన విలువ ఇవ్వడం. ఒకరు ఎప్పుడూ త్యాగాలు చేస్తూ.. మరొకరు వాటిని తమ హక్కుగా భావిస్తే, అది ప్రేమ కాదు.. అసమతుల్యత! ఆరోగ్యకరమైన బంధంలో ఎవరు ఎక్కువ ఇచ్చారు? ఎవరు తక్కువ ఇచ్చారు? అనే లెక్కలు ఉండకపోవచ్చు. కానీ, ఒకరి కష్టం మరొకరికి కనిపించాలి. ఒకరి త్యాగం మరొకరికి విలువైనదిగా అనిపించాలి.

ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. మనకు ఎలాంటి లెక్కలు వేయని భాగస్వామి కావాలి. మన తప్పులను అర్థం చేసుకోవాలి. మన మౌనాన్ని చదవాలి. మనకు నచ్చినట్లుగా మారాలి. కానీ, మన వంతు వచ్చేసరికి మాత్రం 'నన్ను నేను మార్చుకోవాల్సిన అవసరం ఏముంది?' అంటాం. ఎదుటివారు మన కోసం మారాలని కోరుకుంటాం.. మనలోని లోపాలను సరిదిద్దుకోవడానికి మాత్రం ఇష్టపడము. ఈ ఆలోచనా విధానం మారనంతవరకు బంధంలో ప్రేమ కంటే అసంతృప్తే ఎక్కువ.

ఇది జెన్ జీకీ వర్తిస్తుంది. సోషల్ మీడియాలో పర్ఫెక్ట్ రిలేషన్‌షిప్స్, గ్రీన్ ఫ్లాగ్స్, రెడ్ ఫ్లాగ్స్ గురించి బోలెడన్ని పోస్టులు కనిపిస్తాయి. ఒక్క లక్షణాన్ని బట్టి జీవిత భాగస్వామి పర్ఫెక్ట్ అని నిర్ణయించలేం! బలమైన బంధం కోసం సహనం, సంభాషణ, పరస్పర గౌరవం, బాధ్యత అవసరం. ఫిల్టర్ వేసిన ఫొటోతో శరీరం మారనట్లే.. గ్రీన్ ఫ్లాగ్స్ గురించి పోస్టులు షేర్ చేసినంత మాత్రాన వ్యక్తిత్వం మారదు.

మరి, మనలో నిస్వార్థ ప్రేమను ఎలా పెంచుకోవాలి? భాగస్వామి చెప్పేది మధ్యలోనే ఆపకుండా వినండి. మీకు నచ్చనప్పుడు కూడా వారి అభిప్రాయానికి గౌరవం ఇవ్వండి. తప్పు చేసినప్పుడు సమర్థించుకోవడం కంటే అంగీకరించడం నేర్చుకోండి. వారు అడిగినప్పుడే కాదు.. అవసరమైనప్పుడు కూడా తోడుగా నిలవండి. అదే సమయంలో మీ భావాలను, అవసరాలను కూడా స్పష్టంగా చెప్పండి. ప్రేమ పేరుతో మీ ఆత్మగౌరవాన్ని కోల్పోవాల్సిన అవసరం లేదు. గుర్తుంచుకోండి.. మంచి భాగస్వామిని వెతకడం తప్పు కాదు. కానీ, మనల్ని మనం మెరుగుపరుచుకోకుండా అలాంటి వ్యక్తి కోసం ఎదురుచూడటం మాత్రం సరైన ఆలోచన కాదు.

మీ జీవితంలోకి వచ్చే వ్యక్తి మీ జీవితాన్ని అందంగా మార్చవచ్చు. కానీ, మీరు కూడా మరొకరి జీవితంలో అలాంటి వెలుగుగా మారగలిగినప్పుడే.. ప్రేమ ఒక అందమైన అనుభవంగా మారుతుంది. అందుకే ఈ రోజు ఒక్క ప్రశ్న వేసుకోండి.. 'నాకు ఎలాంటి భాగస్వామి కావాలి?' అని కాదు.. 'నేను ఎలాంటి భాగస్వామిని కాగలను?' అని! ఎందుకంటే, ప్రేమలో మనకు దక్కే ఆనందం కంటే.. మన వల్ల ఎదుటివారికి కలిగే ఆనందం కూడా అంతే ముఖ్యం.

---

# బాల్యం మెదళ్లపై 'తెరల' నీడలు!



ప్రతి సాయంత్రం ప్రపంచవ్యాప్తంగా ఒకే దృశ్యం. టీనేజర్ల ఫోన్‌లో చాట్‌లు, వీడియోలు, సోషల్ మీడియా, గేమ్‌ల మధ్య గోల. హోంవర్క్ ఎలాగూ ఏఐ చేసేస్తుంది. ఎదుగుతున్న మెదడు ప్రపంచాన్ని అనుభవించే, నేర్చుకునే తీరులో ఇది లోతైన మార్పు. భారత్‌కు కీలకమైన ఆస్తి.. పాతికేళ్లలోపున్న 65 కోట్ల జనాభా. విద్య, వినోదం, సామాజిక సంబంధాలు ఆన్‌లైన్‌కు మారుతున్నకొద్దీ యువత 'తెరల'మధ్య బతికేస్తోంది. డిజిటల్ ప్రపంచం సమాచారం, విద్యా వనరులకు అపూర్వమైన అందుబాటును, నేర్చుకోవడానికి కొత్త మార్గాలను ఇచ్చింది; ఏఐ ఈ అవకాశాలను మరింత విస్తరించింది. కానీ అదే సమయంలో పిల్లల జీవితాల్లోకి శక్తిమంతమైన, చాలావరకు నియంత్రణ లేని ఒక శక్తి వచ్చింది. నిజానికి -సాంకేతికత సమస్య కాదు; ఆందోళన ఏమిటంటే, జ్ఞానం, భావోద్వేగాలు, ప్రవర్తనకు ఆధారమైన మెదడు వ్యవస్థలు ఇంకా పరిపక్వమవుతున్న కీలక దశల్లో శక్తిమంతమైన డిజిటల్ సాధనాలకు నిరంతరం గురికావడం. ఏకాగ్రత, ప్రణాళిక, నిర్ణయాలు, ఆవేశ నియంత్రణకు తోడ్పడే 'ప్రీఫ్రంటల్ కార్టెక్స్' యుక్తవయసు ఆరంభం వరకు పరిపక్వమవుతూనే ఉంటుంది. దట్టమైన, పునరావృతమయ్యే డిజిటల్ అనుభవాలు కొన్ని మెదడు మార్గాలను బలపరుస్తూ, మరికొన్నింటిని అభివృద్ధి చెందకుండా వదిలేయవచ్చు. అధిక స్క్రీన్ సమయాన్ని మెదడు నిర్మాణంలో మార్పులతో ముడిపెట్టే పరిశోధనలు వస్తున్నాయి; అవి కారణాన్ని నిరూపించవు, కానీ ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, స్వీయ నియంత్రణ, సృజనాత్మకతపై ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తాయి. సామాజిక ఆమోదం కీలకమయ్యే కౌమారంలో సోషల్ మీడియా ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. చిన్న వీడియోలు, ఆటోప్లే, అంతులేని స్క్రోల్, అల్గారిథమిక్ సిఫార్సులు, లైక్‌లు, కామెంట్లు వేగంగా, అనూహ్యంగా వచ్చే బహుమతుల సమస్యలు సృష్టిస్తాయి. ఈ 'వేరియబుల్ రీఇన్‌ఫోర్స్‌మెంట్' పదేపదే తనిఖీ చేయడాన్ని ప్రోత్సహించి, ఒకే పనిపై ఏకాగ్రత నిలపడాన్ని దూరం చేయొచ్చు; 'డిజిటల్' అందుబాటులో ఉన్నప్పుడు, ముఖాముఖి సంభాషణ, నైపుణ్యాభ్యాసం, సొంత ఆలోచనలతో కూర్చోవడం వంటి సాధారణ అనుభవాలు తక్కువ ఆనందాన్నిస్తాయి.

ఏఐ ఈ చర్చను మరో మలుపు తిప్పింది. మానసిక శ్రమను తగ్గించడానికి మనిషి ఎప్పటినుంచో సాధనాలను వాడుతున్నాడు, అది సమస్య కాదు. కానీ ఏఐ మానసిక శ్రమకు తోడ్పడటమే కాదు, దాని స్థానాన్నే ఆక్రమించగలదు. విద్యార్థులు ఇప్పుడు ఆలోచనలు, వాదనలు, వ్యాసాలు, సారాంశాలను ఏఐతో తయారు చేస్తున్నారు. ఆలోచనాత్మకంగా వాడితే ఇవి అభ్యసనాన్ని మెరుగుపరుస్తాయి, కానీ స్వతంత్ర ఆలోచనకు ప్రత్యామ్నాయంగా వాడితే జ్ఞానం, నైపుణ్యాలు పెరిగే మానసిక శ్రమనే బలహీనపరుస్తాయి. కఠిన ప్రశ్నలతో పోరాడటం, సరైన పదాలు వెతకడం, తప్పులు చేయడం, వాదనలను సవరించడం నేర్చుకోవడానికి మూలం. ఏఐ ఈ అనుభవాలను తొలగిస్తే, యువత విమర్శనాత్మకంగా ఆలోచించే, సమాధానాలు వెంటనే దొరకనప్పుడు పట్టుదల చూపే సామర్థ్యంపై ప్రభావం ఏమిటన్నది అడగాల్సిన ప్రశ్న. అలాగే సాంకేతికత ఖాళీ క్షణాలనూ భర్తీ చేస్తే, విసుగు ఇచ్చే ఊహ, ఆలోచన, సృజనాత్మకతకు చోటు తగ్గుతుంది. ఒకరకంగా, ప్రపంచవ్యాప్తంగా యువత, డిజిటల్ సాంకేతికతకు దీర్ఘకాలం గురికావడం ఎదుగుతున్న మెదడును ఎలా తీర్చిదిద్దుతుందనే విషయంలో విస్తారమైన, చాలావరకు నియంత్రణ లేని ప్రయోగంలో పాల్గొంటున్నారు; ఈ సాధనాలను రూపొందించే సంస్థలకు యువతను నిమగ్నంగా ఉంచడానికి బలమైన ఆర్థిక ప్రోత్సాహకాలు ఉన్నాయి. భారత్‌లో విధానపరమైన కదలిక వేగంగా సాగుతోంది. సెప్టెంబర్ 28న కేంద్రం సుప్రీంకోర్టుకు, 18 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఖాతాలు తెరవకుండా వేదికలను నిరోధించేలా ఐటీ నిబంధనలను సవరిస్తామని తెలిపింది. మైనర్లు ఒప్పందాలు చేసుకోలేరని చెప్పే కాంట్రాక్ట్ చట్టం సెక్షన్ 11 ఆధారంగా ఈ పిటిషన్ సాగింది; విచారణ నాలుగు వారాల్లో మళ్లీ రానుంది. ఈ ఏడాది మార్చిలో కర్ణాటక 16 ఏళ్లలోపు వారిపై, ఆంధ్రప్రదేశ్ 13 ఏళ్లలోపు వారిపై ఆంక్షలను ప్రకటించాయి; ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు వారికి నిషేధం అమల్లో ఉంది. అయితే ఇవి ఎంతవరకు ప్రభావవంతమన్నది చర్చనీయాంశం: ఆస్ట్రేలియాలో నిషేధం తర్వాత చాలామంది పిల్లలు సోషల్ మీడియా వాడుతూనే ఉన్నారన్న నివేదికలు ఉన్నాయి, వయసు ధృవీకరణ కోసం అదనపు వ్యక్తిగత సమాచారం సేకరించడం గోప్యత ఆందోళనలను పెంచుతుంది.

ఈ చర్చలో తరచూ విస్మరించబడే మరో ముప్పు: యువతను లక్ష్యంగా చేసుకునే, వారినే సాధనాలుగా మార్చుకునే ఆన్‌లైన్ మోసాలు. ఐ4సీ గణాంకాలను ఉటంకించిన ఒక నివేదిక ప్రకారం, 2025లో 21.77 లక్షల మోసాల ఫిర్యాదులు నమోదై, రూ.19,813 కోట్ల నష్టం నివేదితమైంది; ఫిర్యాదుల్లో 36 శాతం పెట్టుబడి మోసాలు, 19 శాతం సెక్స్‌టార్షన్ (బ్లాక్‌మెయిల్), 6 శాతం 'డిజిటల్ అరెస్ట్'; సుమారు 45 శాతం ఫిర్యాదుల మూలాలు కంబోడియా, మయన్మార్, లావోస్‌లోని నెట్‌వర్కులకు చేరతాయని ఆ నివేదిక అంచనా. యువత ఇందులో బాధితులు మాత్రమే కాదు; నకిలీ ఉద్యోగ ప్రకటనలు, ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా వారి బ్యాంకు ఖాతాలను 'మ్యూల్' ఖాతాలుగా వాడుకుంటున్నారు: బెంగళూరులో ఒక ఇంజినీరింగ్ విద్యార్థి ఖాతా ద్వారా సుమారు రూ.7 కోట్లు తిరిగాయి, హైదరాబాద్ పోలీసులు విద్యార్థులు, డెలివరీ కార్మికుల నుంచి 60-70 ఖాతాలను సేకరించిన నెట్‌వర్క్‌ను బయటపెట్టారు. సాంకేతికత ఇంత అడ్వాన్స్ అయినా మోసాలను ఎందుకు అదుపు చేయలేకపోతున్నాం? సొమ్ము నిమిషాల్లో అనేక మ్యూల్ ఖాతాల పొరల గుండా కదులుతుంది; నెట్‌వర్కులు విదేశాల నుంచి నడుస్తాయి; యూపీఐకి ఫిర్యాదు చేసే లోపే డబ్బు మాయమవుతుంది; ఏఐ మోసాలను మరింత నమ్మకంగా మారుస్తోంది; నియమాలు తెలియని యువత సులభంగా ఉచ్చులో పడుతుంది. ఈ ఏడాది మేలో ఐ4సీ, ఆర్‌బీఐ ఇన్నోవేషన్ హబ్ మధ్య ఏఐతో మ్యూల్ ఖాతాలను పసిగట్టే ఒప్పందం కుదిరింది; ఇవి మంచి అడుగులే, కానీ నష్టంతో పోలిస్తే రికవరీ, శిక్షల వేగం ఇంకా తక్కువే. అందుకే పరిష్కారం బహుముఖంగా ఉండాలి. తల్లిదండ్రులకు ఆచరణాత్మక మార్గదర్శకం కావాలి: పిల్లలకు ఫోన్‌లు లేని సమయాలు, ప్రదేశాలు, రక్షిత అధ్యయన వేళలు, ఆరోగ్యకరమైన నిద్ర, ప్రణాళిక లేని సమయం; లక్ష్యం తెరలను తొలగించడం కాదు, అవి ప్రతి క్షణాన్ని ఆక్రమించకుండా చూడటం. పాఠశాలలు ఆలోచించడం, రాయడం, తర్కించడంలో ఉండే "ఉత్పాదక కష్టాన్ని" కాపాడాలి; మౌఖిక పరీక్షలు, పర్యవేక్షణలో రాయడం వంటివి పెంచాలి. యువత లక్ష్యంగా ఉన్న వేదికలపై ఎక్కువ జవాబుదారీతనం ఉండాలి; తమ ఉత్పత్తులు పిల్లల వికాసాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో బలమైన సాక్ష్యాలు ఇవ్వాలని కంపెనీలను కోరాలి, స్వతంత్ర పరిశోధనకు ప్రభుత్వాలు మద్దతివ్వాలి. అలాగే "మీ బ్యాంకు ఖాతాను ఎవరికీ అద్దెకు ఇవ్వకండి" అనే హెచ్చరికలు, 1930 హెల్ప్‌లైన్ సమాచారం పాఠశాలలు, కళాశాలల్లో చేరాలి. యువ మనసుకు ఉద్దీపన కావాలి, కానీ నిశ్శబ్దమూ కావాలి; సమాచారం కావాలి, కానీ ఆలోచనా కావాలి; సహాయం కావాలి, కానీ పోరాటమూ కావాలి. సాంకేతిక పురోగతిని స్వీకరిస్తూనే, పిల్లలు ఆలోచించడం, ఊహించడం, ఎదగడం నేర్చుకునే అనుభవాలను కాపాడుకోవాలి. ■

---



మనిషి జీవితం ఒక్కరోజులో మారిపోదు.. అలాగే ఒక్కరోజులో పాడైపోదు. వ్యాయామాన్ని ఈ రోజుకు వాయిదా వేయడం, చేయాల్సిన పనిని రేపటికి నెట్టేయడం, సమయాన్ని వృథా చేసే అలవాట్లను చిన్నవిగా భావించడం.. ఇవన్నీ క్రమంగా మన ఎదుగుదలను దెబ్బతీస్తాయి. అలాగే రోజూ చేసే చిన్న మంచి పనులే రేపటి విజయానికి పునాదులవుతాయి. గుర్తుంచుకోండి.. మన భవిష్యత్తును నిర్ణయించేవి అప్పుడప్పుడు తీసుకునే గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. ప్రతిరోజూ మనం అలవాటుగా చేసే చిన్న చిన్న పనులు కూడా!

-మహాదేవ

---

## వింతల్లో వింతలు

# పంది మాంసం ముద్దకు 'కళ' పట్టం!



అమెరికాలోని ఫిలడెల్ఫియా రీడింగ్ టెర్మినల్ మార్కెట్‌లో మూడో వార్షిక 'స్క్రాపుల్ శిల్ప పోటీ' జరిగింది. స్క్రాపుల్ అంటే పంది మాంసం ముక్కలు, అవయవాలతో తయారుచేసే అల్పాహార ముద్ద! 12 మంది ఔత్సాహికులు, ఒక్కొక్కరికి 6 పౌండ్ల (సుమారు 2.7 కిలోల) స్క్రాపుల్ బ్లాక్, 90 నిమిషాల సమయం ఇచ్చారు; థీమ్ మార్కెట్టే. ఒక పోటీదారు దాన్ని లెబ్రాన్ జేమ్స్ జెర్సీగా మలిచింది. జ్యూరీ ఓటు మార్కెట్ మస్కట్ 'ఫిల్బర్ట్' అనే పంది శిల్పం చేసిన టోనీ లీకి దక్కింది. విజేతలకు ట్రోఫీ, స్వాగ్ బ్యాగ్, 100 డాలర్ల గిఫ్ట్ కార్డ్! ప్రజల ఓటు శనివారం ఉత్సవంలో. పందిని తిన్నాక, పందినే శిల్పంగా చూడటం ఫిలడెల్ఫియా ప్రత్యేకత!

# రంజీల్లో పరుగుల సునామీ..
# 400 కొట్టి చరిత్ర సృష్టించిన సుతార్

భారత ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఓ అరుదైన ఘనత నమోదైంది. మిజోరం బ్యాటర్ చిన్మయ్ సుతార్ క్వాడ్రపుల్ సెంచరీ (400 పరుగులు) సాధించి చరిత్ర సృష్టించాడు. సోమవారం నాగాలాండ్‌తో జరిగిన రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ యువ ఆటగాడు అజేయంగా 400 పరుగులు చేసి ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400 పరుగుల మైలురాయిని అందుకున్న రెండో భారత బ్యాటర్‌గా చిన్మయ్ నిలిచాడు.

సోవిమాలోని నాగాలాండ్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో చిన్మయ్ సుతార్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తన కెరీర్‌లో కేవలం రెండో ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడుతున్న అతను, ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో రంజీ ట్రోఫీ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. గతంలో పృథ్వీ షా చేసిన 379 పరుగుల రికార్డును సుతార్ అధిగమించాడు. ఈ జాబితాలో 1948-49 సీజన్‌లో మహారాష్ట్ర తరఫున నింబాల్కర్ చేసిన 443లి పరుగుల స్కోరు మాత్రమే చిన్మయ్ కంటే ముందుంది.

టీ విరామ సమయానికి 392 పరుగులతో క్రీజులో ఉన్న సుతార్, ఆ తర్వాత 155వ ఓవర్‌లో 400 పరుగుల మార్కును అందుకున్నాడు. మొత్తం 517 బంతులు ఎదుర్కొని 46 ఫోర్లు, 7 సిక్సర్లతో ఈ భారీ స్కోరు సాధించాడు. సుతార్ 400 పరుగులు పూర్తి చేయగానే మిజోరం 581/9 పరుగుల వద్ద తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

ఈ మ్యాచ్‌లో ఓ దశలో మిజోరం 391 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో పదో నంబర్ బ్యాటర్ లాల్రెమ్ఫుయియా చక్చువాక్‌తో కలిసి చిన్మయ్ సుతార్ అద్భుత పోరాటం చేశాడు. వీరిద్దరూ ఆఖరి వికెట్‌కు అజేయంగా 190 పరుగులు జోడించి జట్టును పటిష్ఠ స్థితికి చేర్చారు. రంజీ చరిత్రలో పదో వికెట్‌కు ఇది మూడో అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ ఇన్నింగ్స్‌తో బ్రియన్ లారా (501 నాటౌట్), హనీఫ్ మహ్మద్ (499) డాన్ బ్రాడ్‌మన్ (452) వంటి దిగ్గజాల సరసన చిన్మయ్ సుతార్ చేరాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400కు పైగా పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా అతను నిలిచాడు. ముంబైకి చెందిన సుతార్, గతంలో ముంబై తరఫున విజయ్ హజారే ట్రోఫీలో ప్రాతినిధ్యం వహించాడు. ఈ సీజన్‌లో మిజోరం తరఫున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ (వీజూా) నుంచి నిరభ్యంతర పత్రం (చీూజ) పొందాడు. తన తొలి మ్యాచ్‌లోనే 35, 99 (రనౌట్) పరుగులతో సత్తా చాటాడు.




## తెలంగాణ రన్నరప్

హైదరాబాద్, ఆట ప్రతినిధి : బ్యాండీ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 8వ జాతీయ బ్యాండీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు రన్నరప్ సాధించింది. సాకర్, ఐస్ స్కేటింగ్ విభాగాల్లో నిర్వహించే పలు పోటీలో తెలంగాణ యువ జట్టు 3 స్వర్ణాలు, ఒక రజతం సాధించి 18 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. 19 పాయింట్లతో హర్యానా (3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యం) అగ్రస్థానాన్ని దక్కించుకుంది.




## స్పోర్ట్స్

### బీసీసీఐ కీలక నిర్ణయం..
### పురుషుల జట్టు చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పురుషుల జట్టు సెలక్షన్ కమిటీలో కీలక మార్పులు చేసింది. చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజాను నియమించగా, మాజీ క్రికెటర్ రమేశ్ పొవార్‌కు కమిటీలో చోటు కల్పించింది. అజిత్ అగార్కర్ ఈ పదవి నుంచి తప్పుకొన్న నేపథ్యంలో సెలక్షన్ కమిటీ కొత్త కూర్పును బీసీసీఐ ప్రకటించింది. బీసీసీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) రమేశ్ పొవార్ నియామకాన్ని ఏకగ్రీవంగా సిఫారసు చేసింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతో కూడిన సీఏసీ.. దరఖాస్తులను పరిశీలించి, బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. టెస్టు మ్యాచ్‌ల్లో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని ప్రజ్ఞాన్ ఓజా సెలక్షన్ కమిటీకి అధ్యక్షత వహించనున్నాడు. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీలో శివ్ సుందర్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రాతో పాటు రమేశ్ పొవార్ సభ్యులుగా కొనసాగనున్నారు. రమేశ్ పొవార్ భారత జట్టు తరఫున రెండు టెస్టులు, 31 వన్డేలు ఆడాడు. ఆటగాడిగా కెరీర్ ముగిసిన తర్వాత కోచ్‌గా సేవలందించాడు. భారత మహిళల జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేయడంతో పాటు ముంబై, గుజరాత్ జట్లకు కోచింగ్ బాధ్యతలు నిర్వహించాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ కోచ్‌గానూ పనిచేశాడు. పొవార్ కోచ్‌గా ఉన్న సమయంలో భారత మహిళల జట్టు ఆసియా కప్ టైటిల్ గెలుచుకోవడంతో పాటు కామన్వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించింది. మరోవైపు, చీఫ్ సెలెక్టర్‌గా పనిచేసిన అజిత్ అగార్కర్ సేవలను బీసీసీఐ ప్రశంసించింది. 2023 జులైలో బాధ్యతలు చేపట్టిన అగార్కర్ పదవీకాలంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు, రెండు ఆసియా కప్ టైటిళ్లు గెలిచిందని తెలిపింది. ఆసియా క్రీడల్లో వరుసగా రెండు స్వర్ణ పతకాలు సాధించిన విజయాల్లోనూ ఆయన పదవీకాలం కీలకంగా నిలిచింది.

**పురుషుల జట్టు సెలక్షన్ కమిటీ సభ్యులు:**

ప్రజ్ఞాన్ ఓజా - ఛైర్‌పర్సన్
శివ్ సుందర్ దాస్ - సభ్యుడు
ఆర్పీ సింగ్ - సభ్యుడు
అజయ్ రాత్రా - సభ్యుడు
రమేశ్ పొవార్ - సభ్యుడు

# ఫ్లాప్ హీరోపై మళ్లీ 'వందల కోట్లు' నమ్మకం..!



తెల్లని లేస్ కార్సెట్ టాప్ మరియు డెనిమ్ షార్ట్స్‌లో యాషికా ఆనంద్ మెరుపులు

కేజీఎఫ్‌తో పాన్ ఇండియా స్టార్‌గా మారిన యశ్ ఇటీవల 'టాక్సిక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తీవ్రంగా నిరాశ పరిచిన విషయం తెల్సిందే. కన్నడ ప్రేక్షకులు మినహా టాక్సిక్ సినిమాను మరే భాష ప్రేక్షకులు చూసేందుకు ఆసక్తి చూపించలేదు. అంతే కాకుండా యశ్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దాదాపు రెండేళ్లు వెయిట్ చేసి నువ్వు ఎంపిక చేసుకున్న స్క్రిప్ట్ ఇదా అంటూ యశ్ ను ఓ రేంజ్‌లో ట్రోల్స్ చేశారు.



అంతే కాకుండా దర్శకురాలును కాదని యశ్ సినిమాను తీసినట్లుగా అనిపించిందనే విమర్శలు సైతం వచ్చాయి. కేజీఎఫ్ సినిమా కేవలం ప్రశాంత్ నీల్ వల్ల హిట్ అయింది, కనుక యశ్ మళ్లీ ఆ రేంజ్ సినిమాల కోసం ప్రయత్నాలు చేయక పోవడం మంచిదని కొందరు సలహా ఇచ్చారు. కాస్త కిందికి దిగి యశ్ సినిమాలు చేస్తే బెటర్ అని, లేదంటే కెరీర్ చిక్కుల్లో పడే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**యశ్ టాక్సిక్ మూవీ తర్వాత...**

టాక్సిక్ సినిమా ఫలితం తర్వాత కూడా యశ్ మళ్లీ అదే స్థాయి సినిమాను చేయాలని, మళ్లీ కేజీఎఫ్ రేంజ్ హిట్ కొట్టాలని ఆశ పడుతున్నాడు. అందుకోసం స్క్రిప్ట్‌ను చూస్తున్నాడు, ఆ రేంజ్‌లో సినిమాను తీసే వారిని, ఆ స్థాయిలో బడ్జెట్ ఖర్చు చేసే వారిని యశ్ చూస్తున్నట్లు కన్నడ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఫైనల్‌గా యశ్ తో పీఎస్ మిత్రన్ ఒక భారీ సినిమాను చేసేందుకు రెడీ అయ్యాడు. ఆ మధ్య ధనుష్ తో మిత్రన్ అనుకున్న సినిమాను కొన్ని కారణాల వల్ల యశ్ తో చేసేందుకు సంజయ్ లీలా భన్సాలీ రెడీ అయ్యాడని వార్తలు వస్తున్న విషయం తెల్సిందే. అయితే భారీ ఫారెస్ట్ అడ్వెంచర్ మూవీ కావడంతో సినిమాకు వందల కోట్ల బడ్జెట్ ఖర్చు అవుతుందని అంటున్నారు. యశ్ పై ఆ స్థాయిలో ఖర్చు పెట్టడం ఎంత వరకు కరెక్ట్ అంటూ కొందరు ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నారు. యశ్ పై బలమైన కంటెంట్ ఉంటే తప్ప ఖర్చు పెట్టకూడదని విశ్లేషకులు అంటున్నారు.

**సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో...**

సంజయ్ లీలా భన్సాలీ ఈ సినిమాను నిర్మించేందుకు రెడీగా ఉన్నాడు. అయితే యశ్ ను సైతం నిర్మాణ భాగస్వామిగా చేర్చే అంశమై పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పీఎస్ మిత్రన్ హాలీవుడ్ మూవీ ఇండియానా జోన్స్ రేంజ్‌లో ఒక స్క్రిప్ట్ ను రెడీ చేశాడట. విదేశాల్లో ఎక్కువగా షూట్ ఉంటుందని అంటున్నారు. కనుక ఈ సినిమా కచ్చితంగా భారీ బడ్జెట్ మూవీగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. పీఎస్ మిత్రన్ గత చిత్రాల ఫలితాలను చూస్తే ఇప్పుడు ఇలాంటి మూవీ అవసరమా అనే అభిప్రాయం కలుగక మానదు. మిత్రన్, యశ్ కాంబో అంటే కనీసం బజ్ క్రియేట్ అయ్యే పరిస్థితి లేదు. సినిమా మొదలు అయితే ఏమైనా మ్యాజిక్ జరిగి బజ్ క్రియేట్ అవుతుందా అనేది చూడాలి. సాధారణంగా ఒక సినిమా గురించి చిన్న పుకారు వచ్చినా సోషల్ మీడియాలో ఆహా... ఓహో అనే రేంజ్ లో ప్రచారం జరుగుతుంది. కానీ ఈ సినిమా గురించి పెద్దగా పట్టించుకునే వారే లేరు.



దిశా పటాని గ్లామరస్ లుక్: వైరల్ అవుతున్న లేటెస్ట్ మిర్రర్ సెల్ఫీ

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com